జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 10 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 307 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత**

**హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి):** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను

మిగతా1 2లో..

## గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు కంపించిన భూమి

**భయంతో పరుగులు తీసిన జనాలు**

గాంధీనగర్,జనవరి9(ప్రజాజ్యోతి): గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు భూమి కంపించడం కలకలానికి దారి తీసింది. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో

మిగతా 2లో..



## రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

ఈడీ చర్యలపై మమతా నిరసన ప్రదర్శన

మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బీజేపీ

విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఈడీ పిటిషన్



**కోల్‌కతా,జనవరి9(ప్రజాజ్యోతి):** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా

మిగతా 12లో..

## వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులకు అడ్డంపడకండి
- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- గ్లోబల్ డెస్టినేషన్‌గా ఏర్పడనున్న తెలంగాణ
- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమి
- క్యూర్-ఫ్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్ రూపు
- రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం



**హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి):** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు

మిగతా 12లో..

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు?

- ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా!!
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి):** కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది.

మిగతా 12లో..

## గతేడాది మోడీ, ట్రంప్ మధ్య 8సార్లు ఫోన్ కాల్స్

### వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కామెంట్‌పై రణ్‌దీప్ జైస్వాల్

**న్యూఢిల్లీ,జనవరి9(ప్రజాజ్యోతి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడంతో వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ తాజాగా చేసిన కామెంట్స్ ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. గతేడాది

మిగతా 2లో..

## నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

**డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణ న్యాయస్థానం**

**హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి):** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు

మిగతా 2లో..

## హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..**

**ప్రమాదంలో 8మంది దుర్మరణం**

**సిమ్లా,జనవరి9(ప్రజాజ్యోతి):** హిమాచల్ ప్రదేశ్ లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్పి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది

మిగతా 12లో..



## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

**పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది**

**రాయ్‌పూర్,జనవరి9(ప్రజాజ్యోతి):** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు.

మిగతా 2లో..

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు




### గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు

### గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ,జనవరి9(ప్రజాజ్యోతి):** స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు

మిగతా 2లో..

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి**

**నల్లగొండ,జనవరి 9(ప్రజాజ్యోతి):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

మిగతా 12లో..

## కేసీఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

**దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్న ఘనులు**

**పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు**

హైదరాబాద్,జనవరి 9(ప్రజాజ్యోతి): కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ అబద్దాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ధి చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ అండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికష్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు



మొదటిపేజీ తరువాయి..

ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.

బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జంగ్÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

మొదటిపేజీ తరువాయి..

లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

### సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు

### బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్,జనవరి9(ప్రజాజ్యోతి): సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే



గో÷–డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు. నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

## కేసీఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

నిలదీశారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీగజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని తాజ్ కృష్ణా హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌లో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించు కున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు.



ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

భద్రాద్రి కొత్తగూడెం,జనవరి 9(ప్రజాజ్యోతి): గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి..

సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖజాఅ) ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు కంపించిన భూమి

మొదటిపేజీ తరువాయి..

ఏం జరుగుతోందో అర్థంకాక జనాలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు చేశారు. రాజ్‌కోట్ జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ పలుమార్లు భూమి కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6–3.8 మధ్య నమోదైంది. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూర్ తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా టౌన్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో, పరిసరాల్లోని మూడు తాలూకాల్లో ప్రజలు భయకంపితులు అయ్యారు. ఏం జరుగుతోందో అర్థంకాక ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. భారీ కట్టడాలు ఏవీ లేని మైదాన ప్రాంతాలకు పరుగు తీశారు. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న స్కూళ్లు, కాలేజీలకు జిల్లా యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యగా సెలవు ప్రకటించింది. ఇలా వరుస పెట్టి స్వల్పస్థాయి భూప్రకంపనలు సంభవించడాన్ని స్వార్మ్ టైప్ భూకంపంగా పిలుస్తారని అధికారులు చెబుతున్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని వివరించారు. స్వార్మ్ టైప్ భూకంపాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా తెలిపారు.

## నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి..

పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు.

## గతేడాది మోడీ, ట్రంప్ మధ్య 8సార్లు ఫోన్ కాల్స్

మొదటిపేజీ తరువాయి..

మోదీ, ట్రంప్ 8 సార్లు మాట్లాడుకున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ శుక్రవారం తెలిపారు. ఆ కామెంట్స్ మా దృష్టికి వచ్చాయి. గతేడాది ఫిబ్రవరి 13 నుంచి భారత్, అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయి. నాటి నుంచీ ఇరు దేశాల బృందాలు పలుమార్లు చర్చలు జరిపాయి. పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందం కోసం ప్రయత్నిస్తు న్నాయి.

**CHANGE OF NAME**

I, **Ezaz Ul Hasan**, S/o. **Akthar Hasan**, R/o. H.No. 1-6-37, Shanthinagar, Adilabad Town, Dist. Adilabad, State of Telangana, do hereby declare that I have changed the name of my daughter from **"Aleeza Naaz"** to **"Faiza Hasan"** age: 5 years as per the Birth Certificate issued by Municipality, Adilabad. Henceforth, my daughter shall be known and called by the name **Faiza Hasan** for all purposes.

# సాయి విద్యాలయం ఎస్వి స్కూల్‌లో ఘనంగా నిర్వహణ





**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 9 :** సంక్రాంతి అంటే కేవలం ఒక పండుగ కాదు, అది మన సంస్కృతి, సంప్రదాయం, పల్లె వాసన. అలాంటి పండుగ భావాన్ని చిన్నారుల హృదయాల్లో నాటే ఉద్దేశంతో రెబ్బెన మండల కేంద్రంలోని సాయి విద్యాలయం ఎస్వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆ రోజు పాఠశాల ప్రాంగణం అంతా పండుగ కళతో కళకళలాడింది. బాలికలకు ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినీలు తమ సృజనాత్మకతను రంగుల రూపంలో నేలపై ఆవిష్కరించి పల్లె సంస్కృతిని గుర్తు చేశారు. అనంతరం భోగి మంటలను వెలిగించి సంక్రాంతి పండుగ సంప్రదాయాలను కనులకు కట్టినట్టుగా చూపించగా భోగి మంటల చుట్టూ నిలిచిన పిల్లల ముఖాల్లో ఆనందం స్పష్టంగా కనిపించింది. ముగ్గుల పోటీలకు రెబ్బెన ఉపసర్పంచ్ వరలక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొందరపు శంకరమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మ, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ కుమారి మల్లికి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్‌లు జడ్జీలుగా వ్యవహరించి న్యాయ నిర్ణయం ఇచ్చారు. అనంతరం విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి సంక్రాంతి ఆనందాన్ని ఆకాశానికి పంపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన అవిశా సురేష్, సాగరిక, గాయత్రి మేహాతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకోగా అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ వరలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ మాట్లాడుతూ సాయి విద్యాలయం గత 29 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యతో పాటు విలువలు, సంస్కృతి, బాధ్యతను విద్యార్థులకు అందిస్తూ సమాజానికి ఎంతోమంది డాక్టర్లు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులను అందించిందని కొనియాడారు. ప్రస్తుత తరం అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా కేరళ టీచర్లతో విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుప్పా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వైభవాన్ని చేకూర్చారు. పిల్లల నవ్వులు, ముగ్గుల రంగులు, భోగి మంటల వెచ్చదనం, గాలిపటాల ఎగురుడు ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలను సాయి విద్యాలయంలో ఒక పండుగగా కాక ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిపాయి.

# ఆడపడుచు అండా-దండా మన సాగరన్న...



– కీ.శే.కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచులకు చీరలు
– పంపిణీ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 9, జనవరి (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజక వర్గంలోని బతుకమ్మ పండుగకు ఇవ్వవలసిన చీరలను సంక్రాంతి పండుగ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కీ.శే.కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచులకు శుక్రవారం చీరల పంపిణీని చేశారు. మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోనిలోని శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో 3,4,5,6,7,9,16,17 వార్డుల్లోని ఆడపడుచులకు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చీరలను పంపిణీ చేశారు. అదే విధంగా కొత్త నాగార్జున కాలనీ ప్రాణహిత స్టేడియంలో 1,2,8,



12,13,14,15,22,23,24,25 వార్డుల్లో కూడా ఇదేరోజు ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ, మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఆరోగ్య బాగోలేక ఈ బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయలేదని తెలిపారు. ఇప్పుడు మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం బాగవడంతో నా అక్క చెల్లెలకు సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేయమని చెప్పారని అన్నారు. అనంతరం కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 9, జనవరి (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సి ఎం కప్ క్రీడలు -2025 లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐబి. చౌరస్తాలో డి.సి.పి. ఎ. భాస్కర్, ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సి ఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చన్నారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సి ఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల,గురువుల గౌరవశీ కాపాడేలా విద్యార్థులు ప్రతిభ చాటాలి

– అన్ని రంగాల్లో ఖానాపూర్‌ను అభివృద్ధి చేస్తా – సీఎం కప్ ర్యాలీ సభలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి





**ఖానాపూర్ జనవరి 9(ప్రజాజ్యోతి) :** తల్లిదండ్రుల గురువుల గౌరవశీ కాపాడేలా విద్యార్థులు ప్రతిభ చాటాలని ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు అన్నారు శుక్రవారం ఉదయం ఖానాపూర్ పట్టణంలో సీఎం రెండవక్రీడా కప్ ర్యాలీలో పాల్గొన్నారు స్థానిక పాత బస్టాండ్ పాఠశాల నుండి తెలంగాణ చౌక్ వివేకానంద చౌక్ ఎన్టీఆర్ చౌక్ లమీదుగాగర్ల్స్ హైస్కూల్ వరకు ర్యాలీగా వెళ్లి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి క్రీడా యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలవతో విడమ పోజు పటేల్ ఉన్నన్ని రోజులు ఖానాపూర్ సర్వముకో అభివృద్ధిదొక లేదన్నారు విద్యార్థులు మండల స్థాయిలో టాప్ రాగానే అక్కడే పొంగిపోయి ఆగిపోతారని అలా కాకుండా ఈ ప్రాంత పేరు ప్రతిష్టలు దశ దశల వెలిగేందుకు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలోనూ చదువులతో పాటు క్రీడల్లో రాణించిన రోజు కన్నా తల్లిదండ్రులతో పాటు గురువులు గర్వంగా చెప్పకుంటారని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు పేరు ప్రతిష్టలు రావాలంటే ఏ రంగాల్లో నైనా మంచి విద్యార్థి దశ నుంచి కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి శ్రీకాంత్ రెడ్డి ఎంపీడీవో బి.రామాకాంత్ ఎమ్మార్వో సుజాత రెడ్డి ఎంఈఓ సంధ్యారాణి ఎంపీఓ రత్నాకర్ రావు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ మస్కాపూర్ సర్పంచ్ దొని కెన లక్ష్మ,పట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెంబి మండల కేంద్రంలో ఘనంగా సీఎం కప్ ర్యాలీ




**ఖానాపూర్(పెంబి)జనవరి 9 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో సిఎం కప్--2025-26 రెండో ఎడిషన్‌లో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు తమ ప్రతిభను వెలికితీసే మంచి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. క్రీడలు యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో క్రీడల అభివృద్ధికి పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచందర్ పిటి రాము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సప్లిన్ రెడ్డి మహేందర్ చారి పరమేశ్వర్ నారాయణ భీమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, యువకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నార్యాలీ ఘనంగా జరిగింది.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్చే పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ




**ఖానాపూర్ జనవరి 9(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నూతన ఆంగ్లా సంవత్సర క్యాలెండర్ నమస్కరించారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు దురిశెట్టి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి తనను పరిచయం చేసుకొని శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జారపు మురళి మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్ అచ్చ గంగన్నతోపాటు పార్టీ నాయకులుదోనికేని దయానంద్ నిమ్మల రమేష్ మున్సిపల్ మాజీ చేర్మెన్ రాజురా సత్యం మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్తయినా డ్రాయింగ్ , టైలరింగ్ పరీక్షల ఏర్పాట్లు

**నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శనివారం నుండి నిర్మల్ లో జరగనున్న డ్రాయింగ్ టైలరింగ్ పరీక్షల కు ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు .డ్రాయింగ్ లోయర్ పరీక్ష కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మెరాత్ పపేట్, డ్రాయింగ్ హయ్యర్ పరీక్ష కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా ,టైలరింగ్ లోయర్ ,హయ్యర్ పరీక్షల కోసం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సోమవారపేట్ యందు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10 నుండి 12 .30 వరకు పగలు 2నుండి 4. 30 వరకు జరుగుతాయని తెలిపారు. టైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ సొంత కుట్టుమిషన్, ఎంబ్రాయిడరింగ్ తో సహా పరీక్ష సమయానికి ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. పరీక్ష ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. ఈ పరీక్షలకు మొబైల్ ఫోన్ అనుమతించరని తెలియజేశారు. ప్రతిపరీక్ష కేంద్రంలో మెడికల్ సిబ్బంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## చలితో నిరుపేద ప్రజలు ఇబ్బందులు

– నిరుపేదలకు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**ఆసిఫాబాద్, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ నిరుపేదలకు, వృద్దులకు చప్పిడి పెంటయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్, కమలాకర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు వార్డు మెంబర్ చౌదరి యశోద గుండయ్య చేతుల మీదగా నిరుపేదలకు,వృద్దులకు 30 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చలి కాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నమోదు అవుతున్న ఉష్ణోగ్రత కారణంగా నిరుపేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఆ కుటుంబాలకు దుప్పట్లు అందించడం జరిగిందని తెలిపారు. చలి తీవ్రత అధికంగా ఉండటం వలన గ్రామాల ప్రజలందరూ అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారు. వార్డు మెంబర్ మల్లేష్ గ్రామ పెద్దలు పొట్టే గణపతి, గోపాల్, మహేష్ తదితరులున్నారు.

## ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జన్నారం, జనవరి 9 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేధా ఫౌండేషన్ వారి ప్రోత్సాహంతో మండల కేంద్రంలో ఉన్న ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు చేయడానికి సహకార అందించిన మేధా ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ జిషన్ రాయ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రామన్న లకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, జాడి మురళి, గోవర్ధన్, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు

## టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జన్నారం,జనవరి8(ప్రజాజ్యోతి) :** టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని బాదం పెల్లి గ్రామంలో టీబీ పరీక్షలు నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరము మరియు పొగాకు సంబంధించిన పదార్థాలను వాడేవారికి, 60 సంవత్సరాల పైబడిన వారందరికీ ఎక్రేలు తీసి రిపోర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల విజయలక్ష్మిరాజం, ఏఎన్ఎం లహనుబాయి, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ఎస్ టి ఎస్ సురేష్, ఎల్టి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు -ఎస్సై అనూష



**జన్నారం,జనవరి9(ప్రజాజ్యోతి) :** నిషేదిత చైనా మాంజా అమ్మిన,వాడిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గొల్లపల్లి అనూష హెచ్చరించారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని పలు దుకాణాలలో తనిఖీలు చేశారు. చైనా మాంజా వాడడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనూష మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రాణాంతకంగా మారిన ఈ చైనా మాంజాను దుకాణదారులెవరూ విక్రయించవద్దన్నారు. అలాగే.. ఈ మాంజాతో గాలిపటాలు ఎగురవేసినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చైనా మాంజా అత్యంత ప్రమాదకరమైనదని ఇది మనుషుల శరీరానికి తీవ్రమైన గాయాలు కలిగించడంతోపాటు వన్యప్రాణులకు, పక్షులకు ప్రమాదమని కావున నిషేధిత చైనా మాంజా విక్రయించిన, నిలువచేసిన, వాడిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు

## చైనా మంజాను వాడితే కఠిన చర్యలు తప్పవు

– ఏసిపి వెంకటేశ్వర్లు



**జైపూర్, జనవరి 9 (ప్రజా జ్యోతి) :** చైనా మంజా (నైలాన్,గ్లాస్ మంజా) అమ్మకం, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని ఏసిపి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సీఐ నవీన్ కుమార్ ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో జైపూర్ మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాలను శుక్రవారం పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చైనా మంజా తయారీ విక్రయం నిల్వ వినియోగం పూర్తిగా నిషేధించబడిందన్నారు. ఎవరైనా చైనా మంజాను అమ్మినా, వినియోగించినా లేదా నిల్వ ఉంచినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దుకాణదారులకు తగిన సూచనలు కూడా చేశారు. ప్రస్తుతం చిన్నపిల్లలు, పెద్దవారు పతంగులు ఎగరేయడానికి చైనా మంజాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, ఇది ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, పక్షజీవులకు తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తోందన్నారు. చైనా మంజా అత్యంత పదునుగా ఉండటంతో ద్విచక్ర వాహనాలు నడిపే వారి మెడలు, చేతులకు తీవ్ర గాయాలు కలిగి ప్రాణాపాయం సంభవించే అవకాశముందన్నారు. చిన్నపిల్లలు గాయపడే ప్రమాదం ఉన్నదని తెలిపారు. పక్షులు చైనా మంజాకు చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయన్నారు. ఇదే కాకుండా విద్యుత్ తీగలకు చైనా మంజా చిక్కుకోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలు, ఆస్తి నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రజలు చైనా మంజా వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని, తమ పిల్లలకు దీనివల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణానికి హాని చేయని సురక్షతమైన కాటన్ మంజా మాత్రమే ఉపయోగించాలని జైపూర్ పోలీస్ లు తెలిపారు,

## ఈవీఎం గోదాం తనిఖీ

– అదనపు కలెక్టర్‌తో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి"ప్రజా జ్యోతి"సేవలు

"ప్రజా జ్యోతి"దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజా జ్యోతి దినపత్రిక మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా క్యాలెండర్‌ను జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా జ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల గళాన్ని బలంగా వినిపిస్తూ, సామాజిక సమస్యలపై



నిరంతరంగా పోరాడుతోందని ప్రశంసించారు.జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారంపై పత్రిక చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రాధాన్యతతో ప్రచురిస్తూ పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.మీడియా ప్రజల పక్షాన నిలబడి బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఉమ్మడి జిల్లా ప్రతినిధి సుందర్ చారి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి దామ భీమరాయుడు,గద్వాల డివిజన్ రిపోర్టర్ శ్యామ్ సుందర్,అలంపూర్ డివిజన్ రిపోర్టర్ గోపాల్, పాఠకులు,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిపాదిత కళాశాలల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మే నెలలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలల్లో




కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు ఎస్పి శంకర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఈ కళాశాలల భవనాలను ప్రతిపాదించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కళాశాలల్లో తరగతి గదులు,నీటి వసతి,విద్యుత్,సీసీ టీవీ కెమెరాల పరిస్థితి,ఇతరత్రా సౌకర్యాలపై సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టర్ మాట్లాడారు.అదనపు ఎస్పి శంకర్ మాట్లాడుతూ,ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (ప్రజా జ్యోతి): విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం



వనపర్తి పట్టణం మర్రికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, మంచి నూనే, కూరగాయల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులకు ఆహార పదార్థాల నాణ్యత, గడువు పరిలనకు పెట్టీ రిజిస్టరులో విద్యార్థుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్ భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యాలయాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఇటిక్యాల ఎస్ఐకె.రవి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 09: శుక్రవారం రోజున ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇటిక్యాల ఎస్.ఐ. కె.రవి ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ..ప్రజా జ్యోతి క్యాలెండర్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సమాజంలో శాంతి వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా స్టపర్ భీమరాయుడు, అలంపూర్ డివిజన్ రిపోర్టర్ గోపాల్,ఇతరులు సోమనాద్రి,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సెలవుల్లో దొంగతనాలకు చెక్

- ఆటోలపై బ్యానర్లు, ఆడియో సందేశాలతో టూ టౌన్ పోలీసుల వినూత్న అవగాహన

మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో స్వగ్రామాలకు వెళ్లనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో దొంగతనాల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక ఆటో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ భద్రతా సూచనలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లను ఆటోలపై ఏర్పాటు చేశారు. ఆటోల ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ కరపత్రాల పంపిణీతో పాటు ఆడియో సందేశాల ద్వారా దొంగతనాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు సరిగా మూసివేయడం, విలువైన వస్తువులను భద్రపరచడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, సోషల్ మీడియాలో ప్రయాణ వివరాలు పంచుకోకుండా ఉండడం వంటి ముఖ్యమైన జాగ్రత్తలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు అందించారు.




ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సమయంలో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బందోబస్తు, నైట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని, అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 / 112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని కోరారు.
ఈ ఆటో అవగాహన కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని, పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రజలు అభినందించారని అధికారులు తెలిపారు.

## హోంగార్డు సంక్షేమానికి పోలీసు శాఖ భరోసా

- వైద్య రీయింబర్స్‌మెంట్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) హోంగార్డు అధికారుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హోంగార్డుల సమస్యలను ప్రాధాన్యతగా పరిగణిస్తూ, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం హోంగార్డు అధికారుల సంక్షేమ నిధుల నుంచి రెండు వైద్య రీయింబర్స్‌మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ లబ్ధిదారులకు అందజేశారు. హోంగార్డు అధికారి ఎం.డి. రఫియుద్దీన్ ( హెచ్ జీ ఓ 468) భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10,000/- మరియు బి. కంకి రెడ్డి (హెచ్ జీ ఓ 629) కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం మరో రూ.10,000/- చొప్పున మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డు అధికారులు పోలీసు వ్యవస్థలో కీలక భాగమని,



వారి కుటుంబాల సంక్షేమం కూడా శాఖ బాధ్యతేనని తెలిపారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ హోంగార్డులకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, అర్ ఐ లు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత డబుల్ బెడ్రూమ్స్ పంపిణీకి పనులు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్): గద్వాలలో రెండో విడత రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం గద్వాలలో నిర్మించిన



రెండు పడక గదుల ఇండ్లను,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాలను,కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,మొదటి విడతలో రెండు పడక గదుల ఇండ్లు మంజూరై గృహప్రవేశం చేసి నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరిగిందన్నారు.ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.రెండో విడతలో డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరలోనే కేటాయించడం జరుగుతుందన్నారు.రెండు పడక గదుల ఇండ్ల వద్ద మిగిలి ఉన్న విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.నర్సింగ్ కళాశాల పనులు కూడా పూర్తి కావస్తుండడంతో ఈనెల 19న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయం కూడా ఇక్కడికి సమీపంలోనే ఏర్పాటు కానుండడంతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ మ్యాపును పరిశీలించి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కళాశాల వద్ద సిసి రహదారి, ఇతర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కేంద్రీయ



విద్యాలయ ఏర్పాటుకు పరిశీలించారు.నిబంధనల ప్రకారం 5 ఎకరాల స్థలాన్ని విద్యాలయానికి కేటాయించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే కేంద్రం నుంచి సంబంధిత అధికారులు గద్వాలకు వచ్చి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వచ్చే విద్యా సంవత్సరంలో తాత్కాలికంగా గద్వాల కేజీబీవీ లో తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ వేణుగోపాల్,ఏఈ రహీం,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకల్లో అమ్మతల్లి వ్యాధి నివారణకు టీకాలు

మల్దకల్ జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్): శుక్రవారం మల్దకల్ మండలంలోని అమరవాయి,మద్దెలబండ గ్రామాలలో





చలికాలంలో సోకుతుందని తెలిపారు.వైరస్ వల్ల కలిగే ఈ అంటువ్యాధి గాలి ద్వారా మంద మొత్తం వ్యాపిస్తుందని,మేకల కంటే గొర్రెలలో దీని

గొర్రెలు,మేకలకు అమ్మతల్లి(పాక్స్)వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారులు డా.ఉష,డా.వినయ్ కుమార్ మాట్లాడుతూ,గొర్రెలు,మేకలలో అమ్మతల్లి/బొబ్బ రోగం(పాక్స్)వ్యాధి ఎక్కువగా వేసవి లేదా తీవ్రత ఎక్కువగా ఉంటుందని వివరించారు.వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మందలో 50 శాతం వరకు గొర్రెలు మరణించే ప్రమాదం ఉంటుందన్నారు.వ్యాధి సోకిన గొర్రెలు,మేకలలో అధిక జ్వరం (106–107°ఫారెన్‌హీట్),చర్మంపై వెంట్రుకలు లేని భాగాల్లో,తోక కింద,పెదవులు,ముక్కు రంధ్రాలు,కనురెప్పలు,పొదుగుపై ఎర్రని బొబ్బలు,పొక్కులు ఏర్పడతాయని చెప్పారు.అలాగే కళ్ల నుంచి నీరు కారటం,నోటిలో నుంచి సొంగ కారటం,మేత తినకుండా బలహీనపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.శ్వాసకోశ వ్యవస్థపై వ్యాధి ప్రభావం చూపితే గొర్రెలు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని,చూడి గొర్రెలకు వ్యాధి సోకితే ఈసుకొని పోతాయని పేర్కొన్నారు.ఇది తీవ్రమైన అంటు వ్యాధి కావడంతో ఒక్క జీవానికి వస్తే మంద మొత్తం వ్యాపిస్తుందని,అందువల్ల చికిత్స కంటే నివారణే మేలని వారు సూచించారు.అమరవాయి గ్రామ సర్పంచ్ టి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ,గొర్రెల కాపారులు ఈ వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1600 గొర్రెలు,100 మేకలకు అమ్మతల్లి వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో అమరవాయి సర్పంచ్ టి.కృష్ణారెడ్డి, పశువైద్యాధికారులు డా.ఉష,డా.వినయ్ కుమార్,సిబ్బంది మధు,రాజేంద్ర,వెంకటేష్, గ్రామస్తులు మేస్త్రి నాగన్న,పి.తిమ్మప్ప,రాముడు,కె.గోపాల్, టి.గోపాల్,గొర్రెల కాపారులు ఎన్.వెంకట్ రాములు,శివ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధే లక్ష్యం..

- వనపర్తిలో సీఎం కప్-2 క్రీడా జ్యోతి ర్యాలీ ఘనంగా ప్రారంభం
- క్రీడాకారులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (ప్రజా జ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 17 నుంచి నిర్వహించనున్న ముఖ్యమంత్రి కప్ రెండవ ఎడిషన్ క్రీడల నేపథ్యంలో వనపర్తి పట్టణంలో శుక్రవారం క్రీడా జ్యోతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్






అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో క్రీడల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు రాష్ట్రంలో క్రీడల కోసం రూ.840 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి క్రీడలు జీవితానికి అవసరమైన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మధ్యాహ్న భోజన మెనూ తప్పనిసరి* – నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఏనుగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా



తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, బోధన స్థాయి, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. సంక్రాంతి సెలవుల సమయంలో ఆటలు, పాటలతో పాటు మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల మాట వినాలని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థినులకు కలెక్టర్ సూచించారు. గణితం, సైన్స్ వంటి విషయాలపై ప్రశ్నలు వేసి వారి అవగాహనను పరీక్షించారు.
తదుపరి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, పప్పులో ఆకుకూరలు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వంట సిబ్బంది ఇచ్చిన వివరణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్టోర్ రూమ్, సంబంధిత రిజిస్టర్లను కూడా పరిశీలించారు. అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్, సెలవుల్లో పిల్లలతో సమయం గడుపుతూ వారి అలవాట్లను గమనించి సరైన సూచనలు ఇవ్వాలని కోరారు. కేజీబీవీలో తమ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడగగా, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.

## అలింకో చలన పరికరాల పంపిణీకి సన్నాహాలు

- జనవరి 13న మెట్టుగడ్డ స్టేట్ హోమ గ్రౌండ్‌లో కార్యక్రమం

మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు అలింకో హైదరాబాద్ ఆధ్వర్యంలో చలన పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రకటించింది. అక్టోబర్ 2024 మరియు జూన్ 2025 నెలల్లో అలింకో హైదరాబాద్ ద్వారా జిల్లాలో నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపుల్లో అర్హత సాధించిన దివ్యాంగులు, వయోవృద్ధులకు ఈ పరికరాలను అందించనున్నట్లు అధికారులు తెలిపారు. సులభంగా జీవించేందుకు అవసరమైన వీల్‌చెయిర్లు, వాకర్లు తదితర చలన పరికరాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.
ఈ పంపిణీ కార్యక్రమం జనవరి 13, 2026 (మంగళవారం) ఉదయం 9.30 గంటలకు మహబూబ్‌నగర్ మెట్టుగడ్డలోని స్టేట్ హోమ గ్రౌండ్ లో నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హత పొందిన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం కోరారు.

## ప్రజా జ్యోతి"క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అలంపూర్ సిఐ

అలంపూర్ జనవరి 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజా జ్యోతి దినపత్రిక ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ను శుక్రవారం అలంపూర్ సీఐ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ను సీఐ కె.రవిబాబు తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజా



జ్యోతి క్యాలెండర్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా స్టాఫర్ భీమరాయుడు,అలంపూర్ డివిజన్ రిపోర్టర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరకు ఏర్పాట్లను పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- జాతర ఏర్పాట్లను అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 09, (ప్రజా జ్యోతి):** ఐనవోలు జాతరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను పూర్తిచేసి జాతర విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 13 నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆలయం వద్ద చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ, పంచాయతీ రాజ్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేసిన జాతర ఏర్పాట్లు, వాటి పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు సంబంధిత శాఖలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని కలెక్టర్ దర్శించుకున్నారు. అర్చకులు శేష వస్త్రాలను అందించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎస్సై శ్రీనివాస్, ఏఈలు రవికుమార్, సురేష్ కుమార్, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులుగా ఏరుకొండ రవీందర్ గౌడ్

**ఆత్మకూరు, జనవరి 09 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ని ఎన్నిక చేస్తూ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి దశాబ్ద కాలంగా రవీందర్ గౌడ్ కృషి చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఒకే ఒక్క ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సొసైటీని సొంతం చేసుకున్న ఘనత రవీందర్ గౌడ్‌కి దక్కింది. వీటితోపాటు ఏరుకొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా దేశమంతా కోవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలకు విద్యార్థులకు మాస్కులు శానిటైజర్లు వృద్ధులకు బ్రెడ్స్



పండ్లను అందించిప్రజల్లో మంచి గుర్తింపు పొందిన నాయకుడుగా రవీందర్ గౌడ్ పేరు తెచ్చుకున్నాడు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీకి తను చేసిన సేవలను గుర్తించి సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినందుకు గాను తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి డిసిసి అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్‌కి కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం నాయకులకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులకు పేరు పేరునా రవీందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ముందు ముందు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రవీందర్ గౌడ్ తెలియజేశారు.

# టి.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ



- ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణలో టి.ఎస్.జె.యు ప్రత్యేకం
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతను పాటించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



**వరంగల్ సిటీ, జనవరి 09(ప్రజాజ్యోతి) :** సమాజాన్ని చైతన్య పరచడంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టి.ఎస్.జె.యు) పాత్ర అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కందికొండ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డా.సత్యశారద, ప్రత్యేక ఆహ్వానితు లుగా వరంగల్ జిల్లా రవాణా అధికారి శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత, సామాజికవేత్త మండల పరశురాములు, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్‌సిసి కెప్టెన్ సతీష్, ఇంతేజార్గంజ్ సీఐ షుకూర్, మట్టేవాడ సిఐ కరుణాకర్ రావు, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో టి.ఎస్.జె.యు తన ప్రత్యేకతను చాటుతూ ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. బైక్ నడిపే వాళ్ళు మాత్రమే కాకుండా వెనకాల కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించడం ఉత్తమమని సూచించారు. గజిబిజి జీవితంలో ఎన్నో రకాల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఆలోచనలు ఉండటం సహజమని, అయినప్పటికీ వాటిని అధిగమించుతూ తమ ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

మీ నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గ్రహించాలని, అంతేకాకుండా మీ కుటుంబాలు రోడ్డున పడతాయని విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ భద్రత కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా రవాణా అధికారి శోభన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని, రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. ట్రాఫిక్ సిఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సిఐ షుకూర్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, మీ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు. ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.జె.యు రాష్ట్ర నాయకులు తోకల అనిల్, నాగపురి నాగరాజు, నరేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, లింగ బత్తిని కృష్ణ, నీరటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడప అశోక్, కోడగాని మోహన్, మంతెన సురేష్, రావుల నరేష్, 28వ డివిజన్ అధ్యక్షుడు సంపత్ కుమార్, ఏవివి ఎస్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి, ఎన్ ఎస్ సి స్టూడెంట్స్, ధ్రువ, పద్మావతి కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

- సర్పంచ్ మహేందర్ రెడ్డి - మహబూబ్ నగర్ గ్రామంలో మొక్కజొన్నలో రైతు క్షత్ర పాఠశాల
- ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హొన్నప్ప




**రాయపర్తి జనవరి 9 ప్రజాజ్యోతి :** రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హొన్నప్ప పర్యవేక్షణ లో మొక్కజొన్న లో రైతు క్షత్ర పాఠశాల నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా హొన్నప్ప రైతులకు సమగ్ర సస్య రక్షణ అవసరం గురించి వివరించి, విత్తన శుద్ధి ఎలా చేయాలో డెమో చూపించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ మిత్ర పురుగులు మరియు శత్రు పురుగుల గురించి, జీవ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. అనంతరం రాయపర్తి మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని, రసాయన పురుగు మందులను తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ మహేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




- కరస్పాండెంట్ రవిచంద్ర

**రాయపర్తి జనవరి 9 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ రాయపర్తి నందు పాఠశాల కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర అధ్యక్షతన మరియు తంగేళ్ల ఉమా దేవి ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పర్వదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు సకినాలు, గారెలు, పూస, అరిసెలు, లడ్డూలు, పాయసం, తదితర రుచికర మైన తినుబండారాలు చేసి అలరిం చారు. పిమ్మట రంగవల్లులు (ముగ్గుల పోటీలు) హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులు,పతంగులు, మొద లైన విన్యాసాలతో చిన్నారుల సందడి ప్రతి ఒక్కరిని ఆకర్షింప చేశాయి ఈ సందర్భంగాతంగేళ్ళ రవిచంద్ర మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాధాన్యత అవగాహన పరిచి, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలియజేశారు. ఆ తదుపరి ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర . ప్రధానోపాధ్యాయురాలు తంగేళ్ల ఉమా రాణి మరియు ఉపాధ్యాయులు సబిత, అన్నపూర్ణ, అనురాధ, స్వర్ణలత,భాగ్యలక్ష్మి, జ్యోతి, స్వాతి, స్రవంతి, రవళి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఉన్న దృష్టి పట్టణ ప్రజల సమస్యలపై లేకపాయె

- మునిసిపల్ ఎన్నికల్లో ప్రలోభ పెట్టే అభ్యర్థులను ఓడించాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు మున్సిపల్ ఎన్నికల ఓట్లు సీట్లు అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి గెలవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని చెప్పుతున్న ఆచరణలో అవి ఎవరి జేబులు నిండుతున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్న వత్తాసు పలుకుతున్నారే తప్ప అడ్డుకునే పరిస్థితి లేదన్నారు. పైగా మాదన్నపేట నాగూర్లపల్లె ముతోజిపేట మహేశ్వరం రాజ పల్లె మరికొన్ని గ్రామాలను విలీనం చేసి ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని కలిసి వచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నిస్తుందని లేకపోతే ఒంటరిగానైనా పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య పట్టణ నాయకులు వీర్ల రాజు గడ్డం స్వరూప పుట్టపాక సునీత చామంతుల రతన్ పిట్టల యాకయ్య గడ్డం పవన్ బెజ్జంకి రాజేష్ విజయ రవి రమేష్ సదానందం పద్మ కుమారస్వామి తదితరులతోపాటు విలీన గ్రామాల,పట్టణ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



**నడి కూడ జనవరి 09,(ప్రజా జ్యోతి) :** శుక్రవారం నడికూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా, సమయానుకూలంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,జనవరి 09,(ప్రజా జ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరో ముందడుగు వేశారు. నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ కొత్తూరులో రూ. 30 లక్షల వ్యయంతో, అలాగే 49వ డివిజన్ జూలైవాడ, రెవెన్యూ కాలనీల్లో రూ. 1.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని మౌలిక సదుపాయాల పరంగా పూర్తిగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. నిర్లక్ష్యానికి గురైన కాలనీలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నామని, నాణ్యతతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి

- ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**ఎల్కతుర్తి జనవరి 09 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందని బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి క్యాలెండర్ను ఆవిష్కరించారు. జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి పత్రిక సేవలను అభినందించారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ సమాజ సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజా జ్యోతి పత్రిక పాత్ర అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా రాసి అధికార యంత్రంగాన్ని మేలుకొల్పే శక్తి అక్షరాలకు ఉంది. ప్రజా జ్యోతి పత్రిక అలాంటి బాధ్యతాయుత పాత్రను పోషిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందుతోంది"అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీధర్ రావు, సిద్దిపేట జిల్లా యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి




**పరకాల, జనవరి 09,(ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి బీజేపీని ఓడించాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం రెండో వార్డులో పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు ఎజెండాగా మారి పరిష్కారం కావాలంటే సీపీఎం అభ్యర్థులు గెలవాల్సిందేనని అన్నారు. పట్టణంలోని ప్రధాన సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తోందని గుర్తు చేశారు.బీజేపీ పాలనలో పేదలు, కష్టజీవులకు నష్టం కలిగే విధానాలు అమలవుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని, ధరల పెరుగుదలతో పాటు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎన్నికల్లో బీజేపీని ఓడించి సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల చక్రపాణి, నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, బొచ్చు రాజు, దశకుటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట, జనవరి 9, మేజర్ ప్రజాజ్యోతి :** తమతో పాటు 1982 – 83 సంవత్సరంలో 10వ తరగతి వరకు చదువుకున్న బాల్యమిత్రుడు మంత్రి రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు తమ మిత్రుని కుటుంబానికి రూ,,51050 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటుగా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తమతో పాటుగా చదువుకుని మాలో ఒకడిగా ప్రేమ అభిమానాలను పంచుకొని ఆదర్శవంతంగా ఉన్న తమ బాల్య మిత్రుడు ఈరోజు మా మధ్యన లేనందుకు చాలా బాధాకరమని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆయన తమతో గడిపిన మధుర స్మృతులలో గుర్తు చేసుకుని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వలపుదాస్ రమేష్,బాసని జయప్రకాశ్, గౌరోజు రాజేంద్ర ప్రసాద్,బొల్లోజు రవీంద్ర చారి, పసునూటి ప్రకాష్, వినుకొండ శంకరాచారి, రేణికుంట్ల ఐలయ్య, బాసని సంబయ్య, దామర కొండ కుమారస్వామి, దుబాసి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు భద్రత

- సీపీ సన్‌ప్రీత్ సింగ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 09, (ప్రజా జ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెల్మెట్ ధరించి ర్యాలీని ప్రారంభించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.గత ఏడాది వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో 450కుపైగా మంది మృతి చెందినట్లు తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,



మద్యం సేవించి వాహనం నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే మత్తుపదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# ఆధునిక యంత్రాల ద్వారా రైతుకు సమయం..శ్రమ ఆదా

### మొక్కజొన్నలు పట్టే యంత్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను

**తుంగతుర్తి, జనవరి 9,(ప్రజా జ్యోతి):** వ్యవసాయంలో సాంకేతిక తో సాగు సులువు అవుతుందని, రైతుకు సమయం శ్రమ ఎంతో ఆదావుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు.మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగపడే మొక్కజొన్నలు పట్టే యంత్రాన్ని శుక్రవారం రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను



మాట్లాడుతూ...ఈ యంత్రం ద్వారా మొక్క జొన్నలు వేగంగా, సమర్థవంతంగా పట్టే అవకాశం ఉండటంతో రైతులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేస్తూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఈ యంత్రం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ...పంట పొలాల్లో మొక్క జొన్నలు చేతితో పట్టే కష్టాన్ని తొలగిస్తూ ఈ యంత్రం రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్, రైతులు గుండ్ల వెంకన్న, గునిగంటి యాదగిరి, తాళ్లపల్లి మల్లయ్య, గుండగాని రమేష్, గునిగంటి వెంకన్న, గుండగాని కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆలేరు జనవరి 9( ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డు మెంబర్ సంతోష్, బిక్షపతి, బాలరాజు ,నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు మల్లయ్య, రసూల్ ,శ్రీశైలం, మల్లయ్య ,రాములు ,చంద్రమౌళి ,ఐలయ్య, వీరస్వామి, మార్కయ్య ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి మెటీరియల్ అందజేత

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాల 3కి మండల యువజన కాంగ్రెస్



ఉపాధ్యక్షులు 12వ వార్డు సభ్యులు జూగంటి మధు ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగా కిరణ్, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శుక్రవారం కుర్చీలు పలకలు పుస్తకాలు టేబుల్స్ ఫ్యాన్లు గ్యాస్ స్టవ్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తొలిమెట్టుగా వారి యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, వంగాల మహేందర్, బాల సిద్ధులు, భూమండ్ల అశోక్ ,గాజుల వెంకటేష్, శేఖర్ రెడ్డి ,వెంకటేష్ ,రంజిత్ ,ఉమేష్ వినయ్ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ కి "సేవారత్న"పురస్కారం

**భువనగిరి,జనవరి 9(ప్రజాజ్యోతి)** నాంపల్లి లోని ఎన్ టీ ఆర్ తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈరోజు జరిగిన అవార్డుల ప్రధానోత్స వంలోసామాజికంగా దైవికంగా



మరియు వివిధ రంగాలలో 20 సంవత్సరాలకు పైగా విశేష కృషి చేస్తున్నందులకు గాను ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ ని 2026 వ సంవత్సరానికి గాను త్రోన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డా××చింత డేవిడ్ జాన్ గారుచైర్మన్ బిషప్ డా హనోక్ ప్రభాకర్ రెడ్డి విశ్వవాణి స్టేట్ కోఆర్డినేటర్ రెవరెండ్ డా రగుయేల్ రాబర్ట్ మోస్ట్ రెవరెండ్ భాస్కర్ రెడ్డి డీన్ డా జాన్ నెల్సన్ జనరల్ సెక్రటరీ డా రాజారత్నం "సేవా రత్న " పురస్కారంతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిన్నింటి సరోజనా రెడ్డి వివిధ సేవా రంగాలలో నిష్ణాతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గాలపై దాడిని సహించం

### జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్

**మునగాల జనవరి 09 (ప్రజా జ్యోతి):** మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వర్గంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ బాధితుల ఇళ్లకు వెళ్లి గాయపడిన వారిని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బలమైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 11 మంది నిందితులను చేర్చామని, ఘటనపై పారదర్శకంగా, వేగవంతంగా దర్యాప్తు జరిపి నిందితులకు త్వరితగతిన చట్టపరమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం అత్యంత శక్తివంతమైనదని, బాధితులు చట్టంపై పూర్తి నమ్మకం ఉంచాలని కోరారు. గ్రామంలో నిరంతర పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతోందని, పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరూ భయాందోళనలకు గురికావద్దని,



ఎదురుదాడులకు పాల్పడి అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు ధైర్యంగా తమ రోజువారీ పనులు కొనసాగించాలని కోరారు. నిందితులను రూ.5 లక్షల పూజితతో బైండోవర్ చేయనున్నట్లు కూడా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి నంబర్ పేరుతో లంచం.. ఏసీబీ వలలో గ్రామ కార్యదర్శి!

### ఇంటిలోనూ సోదాలు జరుపుతున్న అధికారులు

**తుంగతుర్తి, జనవరి 9,(ప్రజా జ్యోతి):** నూతన గృహం నిర్మించుకుంటున్న వ్యక్తి



నుంచి ఇంటి నంబర్ మంజూరు కోసం డబ్బులు డిమాండ్ చేసిన గ్రామ కార్యదర్శి శుక్రవారం ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముందస్తు ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, లంచం తీసుకుంటున్న క్షణంలోనే గ్రామ కార్యదర్శిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి జగదీశ్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ...మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నూతన ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా తన ఇంటి నెంబర్ కొరకు కార్యదర్శిని సంప్రదించగా కార్యదర్శి బరపటి కృష్ణ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని ఏసిబిని ఆశ్రయించడం జరిగిందన్నారు. అట్టి ఫిర్యాదును పరిశీలించిన తర్వాత ఫిర్యాదుదారున్ని మరొసారి కార్యదర్శి దగ్గరికి పంపించి ఇంటి నెంబరు కు అనుమతి ఇవ్వాలని కోరగా అట్టి కార్యదర్శి కరాకండిగా రూ.6 వేలు ఇస్తేనే ఇంటి నెంబరు ప్రాసెస్ చేస్తానని డిమాండ్ చేశాడని తెలిపారు. అట్టి సమాచారాన్ని పరిగణలోకి తీసుకొన్న నల్లగొండ రేంజ్ యూనిట్ ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. ఏవో సూచన మేరకు అతని స్వాధీనం నుండి మొత్తం రూ.6000 రికవరీ చేసినట్టు తెలిపారు. పంచాయతీ ఎంపీఓ ను పిలిపించి విచారిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్యదర్శి ఇంటిపై కూడా మరొక టీం ఏమైనా అక్రమ ఆస్తులు ఉన్నాయా అని సోదాలు చేస్తున్నట్టు తెలిపారు. కార్యదర్శి కృష్ణను అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లి లోని ఒకటవదనపు స్పెషల్ జడ్జి ఫర్ ఎస్ పి ఈ మరియు ఏసీబీ కేసుల కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాల్సిన బాధ్యతలో ఉండి కూడా అక్రమంగా డబ్బులు వసూలు చేయడం తీవ్రంగా తప్పుబట్టాల్సిన చర్యగా అధికారులు పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏసీబీ 1064 కు సంప్రదించాలని ప్రజలకు




విజ్ఞప్తి చేశారు. ఏసీబీని సంప్రదించడానికి ఏసీబీ క్యూ ఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుందనీ తెలిపారు. బాధితుడు/ ఫిర్యాదుదారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ ఘటన గ్రామస్థుల్లో కలకలం రేపగా, అవినీతిపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ స్పష్టం చేసింది. ఈ దాడిలో ఏసీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయు రాలు ఫాతిమా షేక్ జయంతి ఉత్సవాలు

**భువనగిరి,జనవరి 8(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహం వద్ద



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయు రాలు,ఫాతిమ షేక్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ బర్రె జాంగిర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ షేక్ హమీద్ పాష,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాజీ కౌన్సిలర్ అజీమ్ ఉద్దీన్,బీసీ సంఘం నాయకులు కొత్త నర్సింహా స్వామి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ దేశంలో మహిళల విద్య అభ్యున్నతికి మహిళలలో విద్యను ప్రోత్సహించడానికి సావిత్రిబా యి పూలే తో కలిసి పని చేశారన్నారు. సమాజంలో అసమానతలను తొలగిం చడానికి విద్య ప్రధాన ఆయుధమని విద్యతోనే అన్ని సాధించవచ్చని ఆనాటి కాలంలో మహిళలను విద్య పరంగా దూరం చేస్తున్న అసంఘటిత శక్తులతో పోరాటాలు చేసిన ఘనత ఫాతిమా షేక్ మరియు సావిత్రిబాయి పూలేకి దక్కిందని వారు సందర్భంగా అన్నారు. మహిళలలో విద్యాభివృద్ధికి సేవలు అందించిన ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి వచ్చేతరాలకు ఫాతిమా షేక్ మార్గదర్శకంగా ఉండేవిధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అతిపెద్ద లౌకిక ప్రజాస్వామ్య గల మన దేశంలో కొందరు సనాతన ధర్మ ముసుగులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నాలు చేసి దేశం లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి ప్రయత్నాలను ఆపడానికి లౌకికవాదులు ప్రజాస్వామ్యవాదులు పార్టీలకు అతీతంగా మతాలకతీతంగా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భాస్కర్ నాయక్,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఏశాల అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్, మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, అంబేద్కర్ సంఘం బర్రె సుదర్శన్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మహేందర్, డిటిఎఫ్ సత్యం సార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బాబురావు ఎల్ హెచ్ పి ఎస్ రాజేష్ నాయక్,సామాజిక కార్యకర్త కోడారి వెంకటేష్, ఇక్బాల్ చౌదరి,ఎండి మజర్ బబ్లు రఫీయుద్దీన్ గోరీ, ముజీబ్ ఇస్మాయిల్, నయిమోద్దీన్ బైరపాక సిరిల్,ఎండి రషీద్ ఎరుకల సంఘం కూతాడి సురేష్,గ్యాస్ చిన్న, తదితరులు పాలుగొన్నారు

## గురుకులాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

### - ఎస్టీ గురుకుల బాలుర ప్రిన్సిపాల్ ముజీబుద్దీన్

**మిర్యాలగూడ,జనవరి 09,( ప్రజాజ్యోతి ):** 2026 -27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,జనరల్ విద్యార్థులు ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన గురుకుల సంక్షమ పాఠశాల



బాలురు ప్రిన్సిపాల్ ఎండి.ముజీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు కుల, ఆదాయ,నివాసధ్రువీకరణ పత్రం,బోనఫైడ్ సర్టిఫికెట్, పరీక్ష రుసుం 100 రూపాయలు చెల్లించి దరఖాస్తుచేసుకోవాలన్నారు.5వ తరగతి పరీక్షలతో పాటు 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లను కూడ భర్తీకి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి మూడవ వర్ధంతి

**మునగాల జనవరి 09 (ప్రజాజ్యోతి):** సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి మూడవ వర్ధంతిని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, పేదల పక్షన నిలబడి కార్మిక--కర్షక వర్గాల హక్కుల కోసం అలుపెరుగని



పోరాటాలు చేసిన నిజమైన ప్రజానాయకుడు కామ్రేడ్ కాంతారెడ్డి అని కొనియాడారు. సిద్ధాంతాల పట్ల అచంచల నిబద్ధతతో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. కామ్రేడ్ కాంతారెడ్డి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ, ఆయనకు ఇవే మా విప్లవ జోహార్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందికొండ సత్యనారాయణ, మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ కార్యదర్శి గడ్డం వినోద్, ఉడుం కృష్ణ, వల్లోజు వసంత కుమార్, గడ్డం వెంకన్న (ఎర్రబెల్లి), గడ్డం లింగయ్య, లేళ్ల లింగయ్య, కిన్నెర వెంకన్న, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ అమలు గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ ఇచ్చిన సర్పంచ్

### గ్రామానికి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి

**తుంగతుర్తి, జనవరి 9,(ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ మాట నిలబెట్టుకుంటున్నాడు సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి అవసరమైన ఫ్రీజర్ బాక్స్‌ను శుక్రవారం గ్రామ సహచర వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. గ్రామంలో అకస్మాత్తుగా సంభవించే మరణాల సమయంలో మృతదేహాల సంరక్షణకు ఈ ఫ్రీజర్ బాక్స్ ఎంతో ఉపయోగపడనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు ఇచ్చిన ఆమె ప్రకారం నెల రోజుల వ్యవధిలోనే నా తండ్రి అయినా కీర్తిశేషులు కుంచాల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం నన్ను



భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల అవసరాలను గుర్తించి, హామీలను కార్యరూపంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. మాట నిలబెట్టుకున్న సర్పంచ్ చర్య గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని గ్రామ పెద్దలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్, కడారి సుకన్య, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, దేవదాసు ఏటెర్గు శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి ,యాదగిరి బోర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న ముందస్తు సంక్రాంతి వేడుకలు

**నడిగూడెం, జనవరి 9 ,ప్రజా జ్యోతి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజులు నిర్వహించే భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ విశిష్ట



విశిష్టతలను విద్యార్థులకు అర్థమయ్యేలా శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి చిన్నారులకు సామూహికంగా భోగి పండ్లు పోశారు పల్లె వాతావరణ కల్పించేలా గుడిస ఎడ్లబండి పంటలు ఇంటికి చేరే రైతన్న ఉత్సాహం భోగిమంటలు హరిదాసు గోదాదేవి శ్రీనివాసుడు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు మన పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియపరిచేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ బుస మహేష్ ప్రిన్సిపాల్ బుస్సా సులోచన పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు రాంబాబు లక్ష్మి మల్లిక రజియా స్వప్న నాగమణి శిరీష వీర కుమారి సాజిదా భవాని విజయ జ్యోతి తదితరులు పాల్గొన్నారు...



## హోస కొత్తూరు పాఠశాలలు సైన్స్ మెటీరియల్ వితరణ




**కమ్మరపల్లి జనవరి 9,ప్రజా జ్యోతి.** ప్రముఖ పారిశ్రామికవెత్త ఏనుగు దయానంద్ రెడ్డి ద్వార హోసకొత్తూరు ఉన్నత పాఠశాలకు సైన్స్ మెటీరియల్ ను వితరణ చేసారు. గ్రామ సర్పంచ్ రేవతి గంగాదర్ ఉప సర్పంచ్ మనోహర్ వీడీసీ అధ్యక్షులు సతీష్ లు రిబ్బన్ కట్ చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ కి అందచేశారు. ఎనబై వేల రూపాయల విలువ చేసే రెండు ప్రయోగ టేబల్స్ తో పాటు సైన్స్ సామాగ్రిని దయానంద్ రెడ్డి అందచేసినట్టు ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ తెలిపారు. గతంలో కూడ ఆట సామాగ్రితో పాటు పిల్లలు కూచోవడానికి వీలుగా ఇరవై డెస్క్ బెంచ్ లు పాఠశాల కు అందించారని ఆమె తెలిపారు. పాఠశాలకు చేయూతను అందిస్తున్న దయానంద్ రెడ్డి కి సర్పంచ్ రేవతి గంగాధర్ తో పాటు అతిథులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, నరేందర్,మాధురి, ఆనందం, జాన్ షేక్ రాంపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 105 ఏళ్ల దీర్ఘాయుష్కురాలికి అంతిమయాత్ర




**కమ్మర్ పల్లి జనవరి 9,ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఉట్నూర్ ముత్తమ్మ (105) శుక్రవారం కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శతాబ్దానికి పైగా జీవితం గడిపిన ముత్తమ్మ గ్రామంలో పెద్దవయస్కురాలిగా, అందరి ఆదరణను పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. సాదాసీదా జీవితం, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు, సంప్రదాయ విలువలతో జీవించడం ఆమె దీర్ఘాయుష్కుకు కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. ముత్తమ్మకు పలువురు కుమారులు, కుమార్తెలు, మనుమలు, మునిమనుమరాళ్లు ఉన్నారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక గ్రామస్తులు ఆమె పార్థివదేహానికి నివాళు లర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం సంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు నిర్వహించారు. ముత్తమ్మ మరణంతో కమ్మర్‌పల్లి మండలంలో ఓ శతాబ్దపు జీవన గాథ ముగిసిందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు.

### మహిళ సాధికారత
## ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**ధర్పల్లి: జనవరి/ 9 ( ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు శుక్రవారం నాడు మహిళా సాధికారత ఎన్ఎస్ఎస్ ల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు అందరూ రంగురంగుల ముగ్గులతో కళాశాలను సందడి చేశారు పండుగ వాతావరణం ఏర్పడేలా దీంట్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి మాట్లాడుతూ మన పండుగలు మరియు వాటి యొక్క విశిష్టత విలువల గురించి విద్యార్థులకు తెలియజేశారు చదువు ఒకటే కాదు అన్ని కోణాల్లో చురుగ్గా తయారు కావాలని విద్యార్థినిల కు వివరించారు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటాము మహిళ అంటే అబల కాదు సబల అనే ముందుకు వెళ్లాలని శివుడికి సగభాగమైన మహిళ మనం కూడా మగవాళ్ళతో సమానమైన పనులు చేయగలుగుతున్నాం ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాప కేతర సిబ్బంది అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రవి రాజ్,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కె కుమారస్వామి, శారద, గంగాధర్, రామ్ చందర్, సంజీవ్, సరిత, పద్మ, సంధ్య, నిహారిక, సరళ తదితరులు పాల్గొన్నారు

## జగిర్యాల్ పాఠశాలకు సైన్స్ మెటీరియల్ వితరణ




**బాల్కొండ ఆర్ సిప్రజా జ్యోతి జనవరి 9** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోజగిర్యాల్ గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవెత్త ఏనుగు దయానంద్ రెడ్డి ద్వారా జగిర్యాల్ ఉన్నత పాఠశాలకు సైన్స్ మెటీరియల్ ను వితరణ చేసారు. గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్, వీడీసీ సభ్యులు శ్రీనివాస్, రమేష్, దామోదర్ లు మరియు వార్డు సభ్యులు రాజేశ్వర్ గంగాధర్ సురేష్ సంజీవ్ విగ్నేశ్వర్ ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి లీల రాణి కి సన్మానం చేసి రిబ్బన్ కట్ చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి కి అందచేశారు. లక్ష రూపాయల విలువ చేసే రెండు ప్రయోగ టెబెలతో పాటు సైన్స్ సామాగ్రిని దయానంద్ రెడ్డి అందచేసినట్టు ప్రధానోపాధ్యాయురాలు కళావతి తెలిపారు. గతంలో పిల్లలు కూచోవడానికి వీలుగా డెస్క్ బెంచ్ లు పాఠశాల కు అందించారని ఆమె తెలిపారు. పాఠశాలకు చేయూతను అందిస్తున్న దయానంద్ రెడ్డి కి సర్పంచ్ గడల ప్రసాద్ తో పాటు శ్రేయోభిలాషులు కళ్యాణ్ సుదర్శన్ వి డి సి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## కొండాపూర్ గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలి
### - సర్పంచ్ మనస శ్రీధర్‌కు వినతి పత్రం




**నిజామాబాదు రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం గ్రామ సర్పంచ్ మనస శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో చదువుకు అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో విద్యార్థులు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తే పాఠశాల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావడానికి, యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్‌కు వివరించారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. చదువు ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, యువతను సరైన దిశలో నడిపించేందుకు లైబ్రరీ అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనస శ్రీధర్ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు అంశాన్ని గ్రామ పంచాయతీ సమావేశంలో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మోహన్, ఎండీ వసీం, ఆలకుంట రవి, కె. కళ్యాణ్, బొడ్డు సాయిలు, మంత రజనీకాంత్, మంత విష్ణు, గురజెల గౌతం, జుల్లా కిరణ్, సంపంగి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## సభ్యత్వం లేకున్నా కౌన్సిలర్ టికెట్ కావాలి.. ..!

- టికెట్ కోసం పోటీలో ఆశవహులు
- సభ్యత్వం ఒకపార్టీలో పోటీచేసేది ఇంకో పార్టీ
- సభ్యత్వం లేని వారికి టికెట్ నో అధిష్టానం!
- ఇస్తే ఊరుకోం సీనియర్ కార్యకర్తలు
- ఆర్మూర్ మున్సిపల్ పోరులో పార్టీలకు పరేషాన్




**ఆర్మూర్,జనవరి8(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలు సమిపిస్తుండటంతో ఆర్మూర్ లో రాజకీయ లు వేడెక్కాయ్ ఆర్మూర్ మున్సిపాలిటీ లో 36 వార్డు లు ఉన్నాయి ఆర్మూర్,పెర్కిట్,మామిడిపల్లి, లను కలుపుకొని 36వార్డు లు ప్రతి వార్డు కు ఒక పార్టీ నుండి ఒక అభ్యర్థి పోటీలో ఉంటారు.వీరితో పాటు ఇండిపెండెంట్ అభ్యర్తులు కూడా పోటీలో ఉంటారు.కానీ పార్టీ ల గుర్తులతో పోటీలో ఉండే వారికీ పార్టీ సపోర్ట్ ఉంటుంది ఎలాగైనా గెలువాలని పార్టీ కార్యకర్తలు ఉషారుగా పనిచేస్తారు.కానీ సభ్యత్వం లేని వారి పరిస్థితి? ఆర్మూర్ మున్సిపాలిటీలో జాతీయ పార్టీలు అయినాబీజేపీ, కాంగ్రెస్,బిఎస్పి బిఆర్ఎస్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాంతీయ పార్టీలు ఎంఐఎం పార్టీల నుండి పోటీలో పాల్గొంటారు.అధిష్టానం ఎవరికీ టికెట్ ఇస్తే వారే పోటీ చేయాలి ఆ పార్టీ కార్యకర్తలు కూడా వారికే పనిచేయాలి కష్టపడి పని చేసి వారిని గెల్పించాలి ఇది ఆయా పార్టీ లా నిబద్దత ఆర్మూర్ లో ఇప్పుడు ఒక చిక్కుముడి వచ్చింది గతంలో బీజేపీ పార్టీ లో సభ్యత్వం ఉన్న నాయకులు కాంగ్రెస్ లో కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉన్న నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో ఇలా ఆయా పార్టీల సభ్యత్వలు కల్గి ఉన్నారు.అని అలాగే అధికారం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు గుసగుసలు ఆడుకుంటున్నారు.పూర్వం నుండి పార్టీ లో పనిచేసి సభ్యత్వం ఉన్న మాకు మున్సిపల్ టికెట్ లు ఇవ్వాలి కానీ ఇతర పార్టీ లు మారి వచ్చిన వారికీ టికెట్లు ఇస్తే మాత్రం ఇట్టి విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం సభ్యత్వం లేని వారికీ టికెట్లు ఇచ్చే పన్నాగం పెద్దలు మానుకోవాలి కష్టపడి పనిచేసి అధికారం లోకి తెచ్చాం కొందరు నాయకులు చేస్తున్న కుతంత్రాల ను అధిష్టానం దృష్టిలో పెట్టబోతున్నాం అని సీనియర్ నాయకులు తెలిపార్.

## విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన అవసరం
### - సిరికొండ ఎస్ఐ జాడి రామకృష్ణ






**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడపరాదని, అలా చేస్తే జువెనైల్ హోమ్‌కు పంపడమే కాకుండా తల్లిదండ్రులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశముందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తరువాతే వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు ఇతర వాహనాలు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై రూపొందించిన గోడప్రతులను ఎస్.ఐ. ఆవిష్కరించారు. అనంతరం ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు సిరికొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలులు సహా పలు ప్రాంతాల్లో రోడ్డు భద్రత అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు అప్పన్న హస్తం గోండ్ల శ్రీనివాస్
### - మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం - గ్రామస్తులకు చేయూతనిస్తున్న శీనన్న



**బాన్సువాడ: (బీర్కూర్) ఆర్ సి జనవరి 09 (ప్రజాజ్యోతి)** కష్టాల్లో ఉన్నవారికి సహాయం అందించడం, వారికి అండగా నిలవడం, వారికి అవసరమైన ఆర్థిక సాయం చేయడంబరంగెడ్డీ గోండ్ల శ్రీనివాస్ పెట్టింది పేరు. బీర్కూర్ మండలంలోని బరంగెడ్డి గ్రామానికి చెందిన కల్లేటి ఇంద్రవ్వ (సంగెం) గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ బీర్కూర్ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్ మానవీయతను చాటుకున్నారు. అంత్యక్రియల నిమిత్తం వ్యక్తిగత కారణాల వల్ల స్వయంగా హాజరు కాలేక పోయినప్పటికీ, ఆయన ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ. 5,000/- (అయిదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి వారి బాధను పంచుకున్నారు బరంగెడ్డీ గ్రామానికి చెందిన గుండ్ల శ్రీనివాస్ ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమిపాలైనప్పటికీ ఆయన ధైర్యం కోల్పోకుండా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి మంచి చెడులలో పాలు పంచుకుంటూ ముందుకు పోతున్నారు . ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హొదా ముఖ్యం కాదని ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నప్పుడే నిజమైన నాయకుడిగా మనకంటూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు,నాయకులు ఇందూర్ గజేందర్, నాగుగొండ, మొండ్కారి వీరప్ప, ఫుల్కంటి హన్మగొండ,కాదెపురం గంగారాం, గాజుల పండరి, సందుల రవి, వడ్ల నాగయ్య, గూడెం సాయిబాబు, బోయి లాలయ్య, బోయి సాయిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధలో ఉన్న కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు.

## సాంబాపూర్ గ్రామ అభివృద్ధిపై గ్రామస్తుల ఆశలు
### - పై అధికారుల చొరవతో సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయనే నమ్మకం




**బాన్సువాడ బీర్కూర్ ఆర్ సి జనవరి 09 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని సాంబాపూర్ గ్రామం ఇటీవల నూతన గ్రామపంచాయతీగా అవతరించిన విషయం తెలిసిందే. సర్పంచ్‌గా నూతన బాధ్యతలు చేపట్టి సుమారు 20 రోజులు గడిచినప్పటికీ, గ్రామంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గతంలో బైరాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అమ్లెట్ విలేజ్‌గా ఉన్న ఈ తాండా, అప్పట్లో అనేక మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నది. నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన తర్వాత అయినా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ప్రజలు ఆశించి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ప్రస్తుతం పనుల ప్రారంభంలో ఆలస్యం జరగడంతో కొంత నిరాశ వ్యక్తమవుతోంది. గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామని గతంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా కార్యరూపం దాల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి, సాంబాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తే గ్రామం త్వరలోనే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నూతన పాలక మండలి సమన్వయంతో పని చేసి గ్రామానికి మంచి రోజులు తీసుకురావాలని ఆకాంక్షస్తున్నారు.

## "ప్రజాజ్యోతి" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాసిల్దార్



**సదాశివనగర్ జనవరి 9 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో ప్రజాజ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సదాశివనగర్ తాసిల్దార్ ఆకుల సత్యనారాయణ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాజ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సామాన్యుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తున్నదని ప్రశంసించారు. సమాజ హితానికి అనుగుణంగా నిజాయితీగల వార్తలను అందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ప్రజాజ్యోతి కీలకంగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు చేరడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజాజ్యోతి పత్రిక మరింత ప్రజాసేవతో ముందుకు సాగాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో ఆప్యాయతగా



**చిన్నకోడూరు, జనవరి09,(ప్రజా జ్యోతి):** పాఠశాలలో మీకు అందించే భోజనం రుచికరంగా ఉంటుందా, సరిపోతుందా అంటూ జిలా కలెక్టర్ హైమావతి అనంతసాగర్ పాఠశాల విద్యార్థులతో ఆప్యాయతగా ముచ్చటించారు. శుక్రవారం నాడు అనంతసాగర్ పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు.కామన్ డైట్ మెనూ తప్పకుండా పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.విద్యార్థుల హాజరు ప్రకారం సరైన కొలతలతో రుచికరంగా వంటలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లకుండా ఉపాధ్యాయులు చూసుకోవాలని సూచించారు. అడ్మిషన్లు పెరిగేలా బోధన చేయాలని సూచించారు.

# వెలికట్ట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**కొండపాక, జనవరి 9 (ప్రజా జ్యోతి):**-కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించామని తెలిపారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వినియోగంలో లేని పాత వస్తువులు, ప్లాస్టిక్ సామాన్లు ఉంటే గ్రామపంచాయతీ చెత్త బండికి అందజేయాలని కోరారు. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్శరాములు, వార్డు సభ్యుడు బాబు, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్ కళావతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

- సౌకర్యాల ఏర్పాట్లపై ఆరా
- మున్సిపల్ పరిధిలో 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్

**దుబ్బాక ప్రతినిధి జనవరి 09 (ప్రజా జ్యోతి):-** త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించి, వసతులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పన, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, శౌచాలయాల ఏర్పాటు వంటి అంశాలను ఆయన పరిశీలించి , చేయవలసిన ఏర్పాట్లపై పాఠశాల సిబ్బందితో కలిసి చర్చించారు.దుబ్బాక మున్సిపల్ పరిధిలో 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ ఈ.శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్, సానిటరీ ఇంచార్జి శ్రీకాంత్, దిలీప్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూరియా కార్డులతో రైతులకు మేలు

- వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్ కుమార్



**దౌల్తాబాద్, జనవరి 09: ( ప్రజా జ్యోతి)** రైతులకు యూరియా కార్డులతో మేలు జరుగుతుందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా కార్డులను పంపిణీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కార్డుల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు.యూరియా కార్డు వినియోగ విధానం, ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల వివరాలను నమోదు చేసుకొని ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎరువులు పొందేలా ఈ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. రైతులు తమ కార్డులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా స్వామి, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, సత్యపాల్, గోవర్ధన్ రెడ్డి ,నర్సింలు, రాములు, శ్రీనివాస్, మహేష్, స్వామి, సంతు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థి కాజేయాలనే దుర్బుద్ధితో అత్త హత్య

- సుపారీ గ్యాంగ్‌తో కలిసి ఘాతుకానికి పాల్పడ్డ అల్లుడు - నిందితుల అరెస్ట్ - కేసు వివరాలు వెల్లడించిన ఏసీపీ



**కొండపాక, జనవరి 9( ప్రజా జ్యోతి):-** ఆస్తి కోసం కన్నతల్లి లాంటి అత్తనే కిరాతకంగా హత్య చేసిన ఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో కలకలం రేపింది. కుకునూరుపల్లి పోలీసులు ఈ హత్య మిస్టరీని ఛేదించి అల్లుడితో పాటు సుపారీ గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేశారు.శుక్రవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గజ్వేల్ ఏసీపీ నర్సింహులు, తోగట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కలిసి కేసు వివరాలను వెల్లడించారు.కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సార్లవాడకు చెందిన ఏలూరి రాములమ్మ రాజీవ్ రహదారి పక్కన హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తోంది. ఆమె రెండో కుమార్తె రాధికను ములుగు మండలం తునికి బొల్లారంకు చెందిన జీవన్ రెడ్డి (30)కి వివాహం చేశారు.కరోనా సమయంలో జీవన్ రెడ్డి ఉద్యోగం కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. అత్త దగ్గర డబ్బులు, ఆస్తి ఇవ్వమని అడగగా ఆమె నిరాకరించింది. దీంతో జీవన్ రెడ్డి మనసులో అక్కసు పెంచుకున్నాడు. అత్తకు ఉన్న కోట్ల రూపాయల ఆస్తి, రోడ్డుపక్కన బాగా నడుస్తున్న హోటల్ తనకే దక్కాలనే దురాలోచనతో ఆమెను హత్య చేయాలని పథకం వేశాడు.ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ సెక్యూరిటీ గార్డ్ సలీంతో పరిచయం పెంచుకున్న జీవన్ రెడ్డి, తన ఆర్థిక కష్టాలు, అత్తపై ఉన్న కోపాన్ని అతడితో పంచుకున్నాడు. ఆ క్రమంలో సుపారీ గ్యాంగ్ సహకారంతో హత్యకు ప్లాన్ చేశాడు.ఈ నెల 6న జీవన్ రెడ్డి తన అనుచరులతో కలిసి సార్లవాడలోని అత్త ఇంటికి వెళ్లాడు. ఆమె టీ ఇస్తుండగా ఒక్కసారిగా దాడి చేయించి, టవల్‌తో మెడ బిగించి, దిండుతో ముఖం నొక్కిపట్టి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేశాడు. గతంలోనూ పెట్రోల్ పోసి చంపేందుకు ప్రయత్నించి విఫలమైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈ కేసులో నిందితులైన జీవన్ రెడ్డి, సలీం, పాండు, మహేష్, కృష్ణ, సత్యనారాయణ, నరేష్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు బైకులు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది

# తెలంగాణ ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో ములుగు విద్యార్థుల ప్రతిభ

- జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతులు అందుకున్న విద్యార్థులు




**ములుగు,జనవరి 9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో శుక్రవారం సిద్దిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పోటీలలో ములుగు మండలం కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో భాగంగా జూనియర్స్ విభాగం(రాత పరీక్ష)లో మండల కేంద్రమైన ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములుగు కు చెందిన విద్యార్థి ఏళ్ళు మనీరుతు రెడ్డి అద్భుతమైన ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలోనే ప్రథమ బహుమతిని సాధించారు. సీనియర్స్ విభాగంలో హెడ్ టెడ్ ఎక్స్ టాక్స్ మౌఖిక పోటీలలో కేజీబీవీ ములుగు కు చెందిన విద్యార్థిని పావని జిల్లా ప్రథమ స్థానంలో నిలబడి బహుమతిని గెలుచుకుంది.కాగా మణిరుత్ రెడ్డికి ఆంగ్ల ఉపాధ్యాయురాలులు జ్యోతి,రెజీనా గైడ్ గా వ్యవహరించారు,పావనికి ఉపాధ్యాయిని పద్మ గైడ్ గా వ్యవహరించి విద్యార్థులను జిల్లాస్థాయిలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో విజయం సాధించారు.సిద్దిపేట జిల్లా స్థాయిలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు వారికి శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి అభినందించారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ములుగు మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్లభాష బోధనలో నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఈ విజయం నిదర్శనమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు.

# రిజర్వాయర్ల కిల్ల సిద్దిపేట జిల్లా సగం మందికి రుణమాఫీ కాలేదు

- సీఎం సిద్దిపేటకు రా.. - రుణమాఫీ కానీ 22 వేల మందిని చూపిస్తా
- అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వస్తే తెలుస్తుంది గోస - మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు







**నంగునూరు,జనవరి 9 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్టు పెట్టి చేసిన రుణమాఫీ హామీ సగం మందికి అందలేదు... సిద్దిపేట నియోజకవర్గంలో 22,000 మందికి రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభానికి వస్తే 22 వేల మంది రైతులతో ఇక్కడికి వస్తాము.. రుణమాఫీ చేసేదాకా రైతులతో ఇక్కడే కూర్చుంటానని మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట లోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైనదని అన్నారు. రేవంత్ రెడ్డి రైతుల ఉసురు పోసుకుంటూ బిచ్చగాళ్ళుగా మారుస్తున్నారని విమర్శించారు. రెండు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టాడని ఆరోపించారు. వానకాలం పంట 600 కోట్లు బోనస్ పెండింగ్ పెట్టడని తెలిపారు. రెండేళ్లలో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదని అన్నారు. ఐదు కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మరో మూడు లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వవచ్చునని తెలిపారు. రైతులపై కక్షగట్టి పనిచేస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తే బాగుంటుందని అన్నారు .సిద్దిపేట నియోజకవర్గంలోని 22 వేల మంది రైతులకు రుణమాఫీ కావాలని అడుగుతానని అన్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో జరిగిన నిర్మాణాలను, పథకాలను ప్రారంభించి కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. వేల మంది పోలీసులను పెట్టుకొని అశోక్ నగర్ లో రేవంత్ రెడ్డి సినిమా టాకీస్ ప్రారంభించడానికి వెళ్లాడని, పక్కనే ఉన్న అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వస్తే నిరుద్యోగుల గోస తెలుస్తుందని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినారని పేర్కొన్నారు. హైదరాబాదులో విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు .మాజీ సీఎం కేసీఆర్ కలలు నిజమైనందున ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మూడు నెలల నుంచి పనిచేస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో రిఫైనరీ యూనిట్ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనా వచ్చినా కూడా కేసీఆర్ రైతుబంధును ఆపలేదని తెలిపారు. కేసీఆర్ బిస్కెట్ల తరహాలో ట్రాన్స్ఫార్మర్లు పంచిపెట్టాడని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు 12 గంటలు రావడం లేదన్నారు. యూరియా కోసం యాపులు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్యక్రమంలో నర్మెట్ట సర్పంచ్ స్వాతి బాబు , తెరాసానేతలు రాధాకృష్ణ శర్మ ,జాప శ్రీకాంత్ రెడ్డి, మాణిక్య రెడ్డి , రాగుల సారయ్య, సోమిరెడ్డి ,వెంకటరెడ్డి, మహిపాల్ రెడ్డి, రమేష్ గౌడ్ ,సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలి

- గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి: కలెక్టర్
- ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా
- సీఎం కప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాలి: కలెక్టర్
- రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు
- పండుగ వాతావరణంలో సీఎం కప్ ర్యాలీ మెదక్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు నిర్వహణ
- సియం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్






**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 09:** గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి కప్ (సి.యం కప్) టార్చ్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తో కలిసి టార్చ్‌ని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు.సీఎం కప్ ర్యాలీ పటిష్టంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడ మేనని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీఎం కప్ అబశ్రీశ్రీ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు . ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా అబశ్రీశ్రీ ముందుకు. పోతుందని గుర్తు చేశారు.పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లు గా ఎదుగొచ్చని అన్నారు.సి.యం కప్ ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి సాధన చేసి, జిల్లా లోనే కాక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్.సి.సి క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు వరకు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామఉపాధ్యా యులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

# క్యాలెండర్ ఆవిష్కరణ



**కొండపాక జనవరి 9 (ప్రజా జ్యోతి):-** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు గారి చేతుల మీదుగా దుద్దెడ శంభు దేవాలయ 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 13, 14, 15 తేదీల్లో జరగనున్న శంభు దేవాలయ బ్రహ్మోత్సవాలకు, 15న జరిగే శివపార్వతుల కళ్యాణానికి హాజరుకావాలని ఆలయ ట్రస్టు సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. శంభు దేవుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని హరీష్ రావు గారు ఆకాంక్షంచారు.

# 20 న చలో ఇందిరాపార్కు'

తెలంగాణ పోరు దీక్షకు తరలిరావాలి - తెలంగాణ సాంస్కృతిక సారధి పిలుపు

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 09:** ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఉద్యోగ సాధనకై 20వ తేదీ నాడు హైదరాబాద్ లోని 'చలో ఇందిరాపార్కు' తెలంగాణ పోరు దీక్ష కు పిలుపు మేరకై ఉద్యోగాల సాధన కొరకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం పిలుపు నివ్వడంతో మెదక్ లోని తెలంగాణ భవన్ వద్ద పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా మెదక్ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు గుడాల సత్యనారాయణ, జిల్లా కళాకారులు ,చికోడ్ సాయిలు , ఎ ప్రేమ్ కుమార్ , శేకర్ చారి ,కంచన్ పల్లి బిక్షపతి , శ్రీశైలం గౌడ్ , జి చంద్ర శేఖర్, వడ్ల నవీన్ కళాకారులు పాల్గొన్నారు. 20వ తేదీ నాడు జరిగే దీక్ష కు కళాకారులు భారీ ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.



# ఖాన్ కాలనీలో బోరు మరమ్మతు చేయించిన మాజీ కౌన్సిలర్



### కాలనీవాసుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన మాజీ కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ

**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డు ఖాన్ కాలనీలో మిషన్ భగీరథకు అనుసంధానమైన బోరు మోటార్ చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని కాలనీవాసులు 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో సమస్యను గుర్తించి తక్షణమే బోరు మోటార్‌ను మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా మీర్ తాహెర్ అలీ మాట్లాడుతూ, గతంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం ఈ బోరు మోటార్‌ను కాలనీకి అనుసంధానం చేసినట్లు తెలిపారు. దీని ద్వారా కాలనీవాసులకు సులభంగా నీటి సరఫరా జరుగుతోందన్నారు. ప్రస్తుతం చెడిపోయిన మోటార్‌ను మున్సిపల్ సిబ్బంది సహకారంతో మరమ్మతు చేసి తిరిగి అమర్చడం జరిగిందని చెప్పారు. తాను కౌన్సిలర్ ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, ప్రస్తుతం అధికారంలో లేకున్నా కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి ముందుంటానని స్పష్టం చేశారు. ఈ బోరు మోటార్ గతంలో కూడా పలుమార్లు చెడిపోగా తానే ముందుండి మరమ్మతులు చేయించానని గుర్తు చేశారు. తనపై కాలనీవాసులకు ఉన్న నమ్మకంతోనే సమస్యను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వారికి సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో కూడా తన వద్దకు వచ్చే ప్రతి సమస్యను కర్తవ్యంగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మీర్ తాహెర్ అలీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్, అంజద్, యూసుఫ్ భాయ్, ఖాజా మోయినోద్దీన్, ఛోటు తో పాటు మున్సిపల్ సిబ్బంది, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి





**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో పరిగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పాల్గొని, రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీపై ఉన్న విశ్వాసాన్ని మరింత బలపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, బూత్ స్థాయి కమిటీలను మరింత చురుకుగా పనిచేయించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిగి లో అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్





**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని 12, 13, 15 వార్డులలో రూ.50 లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన సిసి రోడ్లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోర్ వెల్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి, పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న పబ్లిక్ టాయిలెట్స్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం నస్కల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి, పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.50 కోట్లతో పనులు టెండర్ దశలో ఉన్నాయి సీసీ రోడ్లు, మురికి కాలువలు, పట్టణంలోని అన్ని వార్డులలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పరిగి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వర్, పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, కడుమూరి శ్రీను, దండు అశోక్, అనెం ఆంజనేయులు, తౌరియా నాయక్, కుడుములు వెంకటేష్, అక్బర్, శ్రీధర్ నస్కల్ వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, గణేష్ అలాగే మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరును మాయం చేసే కుట్ర - సీఎం రేవంత్ రెడ్డిపై తలసాని తీవ్ర విమర్శలు

### - కార్పొరేషన్ సాధించే వరకు దశలవారీ ఉద్యమాలు : 11న సమావేశం, 17న పదివేల మందితో భారీ ర్యాలీ







**సికింద్రాబాద్ / బోయిన్ పల్లి, జనవరి 9 (ప్రజా జ్యోతి) :** 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరును రూపుమాపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పేరిట మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను విస్మరించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సికింద్రాబాద్, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేష్, పలువురు కార్పొరేటర్లు, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, వ్యాపార--వాణిజ్య--కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రాంత ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలను సంప్రదించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలను ఇష్టానుసారంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. డివిజన్ల విభజన కూడా క్షేత్రస్థాయిలో పర్యటించకుండా, కార్యాలయాల్లో కూర్చొని గూగుల్ మ్యాప్స్ ఆధారంగా చేయడం దారుణమని అన్నారు. ప్రస్తుతం ఉన్న 150 డివిజన్లను 300కు పెంచి హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ పేర్లతో మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆరోపించారు. సికింద్రాబాద్ పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు అహింసా మార్గంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని తలసాని స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్‌లో విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు చెప్పారు. అనంతరం ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ సర్కిల్ మీదుగా ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ముట్టడిస్తామని, అవసరమైతే బంద్‌లు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే సెక్రటేరియేట్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి దమ్ము ఉంటే హైదరాబాద్ పేరు మార్చాలని సవాల్ విసిరారు. 220 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరును మార్చి వేరే పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, టి. మహేశ్వరి, కుర్మ హేమలత, సామల హేమ, ప్రసన్నలక్ష్మి, కంది శైలజ, రాసూరి సునీత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శాదం బాలరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేశన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**పలు సంఘాల సంపూర్ణ మద్దతు :** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు ఉద్యమానికి పలు వ్యాపార, వాణిజ్య, కార్మిక, కుల సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి సికింద్రాబాద్ పార్లమెంట్, కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 35కు పైగా సంఘాల ప్రతినిధులు హాజరై తమ తీర్మానాలను ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, తాము సికింద్రాబాద్ ప్రాంతంలో పుట్టి పెరిగినవారమని, తమ అస్తిత్వాన్ని దెబ్బతీస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు అన్ని వర్గాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మద్దతు తెలిపిన సంఘాల ప్రతినిధులను తలసాని అభినందించారు.

# రూ 9.90 కోట్లతో తిరుమలగిరి చెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం

### సుందరీకరణ, ఎస్టీపీతో మోడల్ లేక్‌గా తీర్చిదిద్దుతాం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జనవరి 9 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 7వ వార్డు తిరుమలగిరి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణతో పాటు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.9 కోట్ల 90 లక్షల నిధులను మంజూరు చేయడం కంటోన్మెంట్ చరిత్రలో కనీవినీ ఎరుగని విశేషమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తిరుమలగిరి చెరువు సుందరీకరణ, ఎస్టీపీ నిర్మాణానికి అవసరమైన ఎన్ఓసీ కంటోన్మెంట్ బోర్డు నుంచి లభించడంతో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక కృషి ఫలితంగానే ఒకే పనికి ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరయ్యాయని ఆయన అన్నారు. పనుల ప్రారంభానంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి, గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణతో కాలనీలు, బస్తీల వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. చెరువులోకి నేరుగా కలిసే మురుగు నీటిని ఎస్టీపీ ద్వారా శుద్ధి చేసి శుభ్రమైన నీటిని చెరువులోకి విడుదల చేయడం వల్ల దోమల బెడద తగ్గడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని వివరించారు. చెరువు సుందరీకరణలో భాగంగా ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చెరువు కట్ట బలోపేతం వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తిరుమలగిరి చెరువును నియోజకవర్గంలోనే మోడల్ లేక్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న కంటోన్మెంట్ సీఈఓ, అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాలనీలు--బస్తీల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల మరియు బస్తీల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవనూర్ గ్రామంలో తీవ్రనీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

### - కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు పెద్దపులి ఖాసీం



**యాలాల్ జనవరి 9 ప్రజా జ్యోతి :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దేవనూర్ గ్రామంలలో 8వార్డులో తీవ్ర నీటిసమస్య ఉన్నది అని తెలియజేయడంతో తక్షణమే బోరు వేయించారు, స్థానిక నాయకులకు తెలుపడంతో బోర్ వేయించి మోటార్ దింపి ప్రజలకు నీటినిసమస్య తీర్చడం జరిగింది. దేవనూరు గ్రామంలో నీటి సమస్య తీర్చినందుకు ప్రజలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అడిగిన వెంటనే నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే ధన్యవాదాలు అని దేవనూర్ గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దపులి ఖాసీం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శ్రీనివాస్, హన్మ్య నాయక్, కెఎన్ఎస్,బి పరమేశ్వర్, కోసి రవి గౌడ్, బొడ్కా ఎల్లప్ప, డి శ్రీనివాస్,మైబెల్లి,కొస్గి మొగులయ్య, యం చెన్నప్ప, యం నర్సింలు, యువ నాయకులు 4వార్డు నెంబర్ చిన్నిలి,ప్రవీణ్ కుమార్ వి లక్ష్మణ్వడ్డే నగేష్, మంత్రి శ్రీనివాస్, కె గోపాల్, రఫిక్, హాజీ ముస్తఫా,యం శ్రీనివాస్, మేరాజు కె మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాళికామాత అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

### - మందిపాల్ సర్పంచ్ నాగరాజ్ యాదవ్





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపల్,మక్త వెంకటాపూర్ జంట గ్రామాలలో శుక్రవారం రోజు కాళికామాత అమ్మవారి బోనాలు జంట గ్రామాలైన సర్పంచ్ నాగరాజ్ యాదవ్, జరుప్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాళికా మాత హిందూమతంలో సమయం, మార్పు, సృష్టి, విధ్వంసం, మరణానికి సంబంధించిన ముఖ్యమైన దేవత,శక్తి స్వరూపిణి,ఆదిశక్తి రూపం అని ఆమె దుర్గా దేవత నుండి ఉద్భవించింది అని అమాయకులను రక్షంచడానికి పుట్టిన తల్లి వలె చెడును నాశనం చేస్తు,భక్తులకు రక్షణ మరియు మోక్షన్ని ప్రసాదిస్తుందని,ఆమెను విశ్వానికి తల్లిగా,ప్రధాన శక్తిగా భక్తులు పూజిస్తారు.ఆమె సాధారణంగా నల్లగా,అనేక చేతులతో,పొడవాటి నాలుకతో,మానవ చేతులతో చేసిన నెక్లెస్,తలల నెక్లెస్ ధరించి ఉంటుంది,కానీ ఆమె భక్తులకు తల్లిలా ఆశీర్వదిస్తుందని పలువురు భక్తులు అన్నారు.

## కంటోన్మెంట్ మూడో వార్డులో ధనుర్మాసం ప్రత్యేక పూజలు



**బోయిన్ పల్లి, జనవరి 9. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ మూడో వార్డు కార్ఖనలోని శ్రీ హరి హర నారాయణ ఆలయంలో ధనుర్మాసం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో దఫేదర్ నర్సింహ రాజుతో పాటు కమిటీ సభ్యులు గోవర్ధన్, నరేశ్, రాజ్ కుమార్, లాగణేష్, యోగేందర్ సాయి, భవాని, సుబ్రహ్మణ్యం, మోని నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత సామూహిక బాధ్యతే

### - ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి
### - లైసెన్సులు లేకుండా నడిపితే కఠిన శిక్షలు తప్పవు
### - కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు



**కూకట్ పల్లి,జనవరి 09 (ప్రజా జ్యోతి) :** వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ చైతన్యంతో వ్యవహరించాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) శ్రీనుబాబు అన్నారు. నిజాంపేటలోని సుశీల్ టీవీఎస్ ప్రాంగణంలో గురువారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలు రహదారి ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. రహదారి ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. రహదారి భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఇది సామూహిక బాధ్యతగా ప్రతి పౌరుడు భావించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అన్నపూర్ణ, సుశీల్ టీవీఎస్ నిర్వాహకులు, రవాణాశాఖ ఉప ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీడియా వారధిగా పనిచేయాలి : డాక్టర్ రమేష్

### - ఆర్ఎన్ సి హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో తేజ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి9 (ప్రజా జ్యోతి) :** వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తూ దూసుకుపోతూ, పేద ప్రజలకు అందుబాటులో వుంటూ 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎన్ సి హాస్పిటల్ బాలానగర్ బ్రాంచ్ వైద్య బృందం ఆధ్వర్యంలో శుక్రవారం తేజ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. తేజ్ న్యూస్ ప్రతినిదులు, వాసాల సాయి తేజ్, వాసాల కార్తీక్ తేజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్. సి రమేష్ ముఖ్య అతిధిగా హాజరైనాడు. ఈ సందర్భంగా డాక్టర్. రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర క్రియాశీలకం అని అన్నాడు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజా మన్ననలు అందుకునేలా పనిచేయాలని తేజ్ న్యూస్ ప్రతినిధులకు ఆయన సూచించారు. ఎల్లవేళలా తేజ్ న్యూస్ కు తమ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్. సుశీత్ కుమార్,హెచ్ఆర్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ వాసాల బాలారాజ్,జీ.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొడిమ్యాల,జనవరి 09,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని విజ్ డమ్,విద్యాభారతి హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్,ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలోఉచిత నేత్ర వైద్య శిబిరం

జగిత్యాల టౌన్, జనవరి09,ప్రజాజ్యోతి జగిత్యాల లయన్స్ క్లబ్ ఆఫ్ 2026 జనవరి09 శుక్రవారం రోజున ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం వారి కార్యవర్గ సహకారంతో స్థానిక జగిత్యాల సంఘ భవనం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాముల




సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ తాటిపాముల వినోద్ కుమార్ డిసి, యంసి హాజరయ్యారు ఈ నేత్ర వైద్య శిబిరం నకు జగిత్యాల పరిసర ప్రాంత ప్రజలు 66 మంది హాజరు కాగా వారిని రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ ప్రభాకర్ కంటి పరీక్ష,ఉచిత బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న 27 మందిని గుర్తించి శస్త్ర చికిత్స ఆపరేషన్ గురించి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు రవాణా ద్వారా తీసుకు వెళ్లారు జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ల శంకర్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కోశాధికారి సామర్ల శ్రీహరి, జంబుక రాజు, కొమ్మినేని మల్లేశం, ముల్క గంగాధర్ ,అనుమల్ల విలాస్, మానపురి శ్రీనివాస్, చిలుక రాజన్న,దోపటి దేవదాస్,పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ కోశాధికారి కొక్కుల ప్రభాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భీమారం జనవరి 9 (ప్రజా జ్యోతి ) పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ అన్నారు. గ్రామంలోని మహిళలకు శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాన్ని చేపట్టారు. ఈ



సందర్భంగా గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంతన్న సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన రాజేందర్, దువాస గంగాధర్, ఉడుగుల వివేక్, మ్యాకల మహేష్, బుడుత ప్రమోద్, గంగానర్సయ్య, అశోక్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## కొత్త పేటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు,

ఎండపల్లి, జనవరి 9,(ప్రజా జ్యోతి) మండలంలోని కొత్తపేట గ్రామంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను కొత్తపేట పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు హాజరై




,వీక్షించారు.,ఇందులో భాగంగా పిల్లలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పిల్లలకు భోగి పళ్ళు పోయడం,హరిదాసు కీర్తనలు,సంప్రదాయ వేషధారణలతో పిల్లలు అలరించడం జరిగినది. అనంతరం.తదుపరి ముగ్గుల పోటీలో గెలుపొందిన ,హరిదాసు వేషధారణ వేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి కొత్తపేట గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు, ఉన్నత పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు రాజమణి ప్రాథమిక పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ,

## శ్రీ విద్య స్కూల్ లో ముందోస్తు సంక్రాంతి సంబరాలు

### -అంగరంగ వైభవంగా ముందోస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల రూరల్, జనవరి 09, ప్రజజ్యోతి తెలుగువారి అతిపెద్ద పండుగైన మకర సంక్రాంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా లోని జగిత్యాల రూరల్ మండలం మొరపెల్లి గ్రామంలోని శ్రీవిద్య స్కూల్ లో 2026 జనవరి 09 శుక్రవారం రోజున సంక్రాంతి సంబరాలు' అత్యంత వైభవంగా జరుపుకున్నారు పాఠశాల ప్రాంగణమంతా పల్లె వాతావరణాన్ని తలపిస్తూ, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచింది. మన సాంస్కృతి సంప్రదాయలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యం తో పాఠశాల యజమాన్యం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సంక్రాంతి వేడుకల కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఉత్సాహం ఉరకలేసింది తదుపరి పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన భోగి మంటల కార్యక్రమంలో అందరూ పాల్గొని పాత జ్ఞాపకాలను వీడి కొత్త వెలుగులు వైపు సాగాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి అలాగే చిన్నారులు చేసిన సందడి పాటశాల లో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మన మూలమైన వ్యవసాయం, పండగల విశిష్టత లను తెలిపి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో రైతుల కష్టాన్ని విద్యార్థులకు తెలియ చేస్తూ రైతులు పంటలు పండించే విధానం రైతు కష్టం, ప్రకృతి ప్రాముఖ్యతను పండుగ విశిష్టతలను తెలియజే యడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరెస్పాండంట్ వెంకట రమణ మాట్లాడుతూ భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సంప్రదాయ వేషధారణ విద్యార్థులందరూ పట్టు వస్త్రాలు, లంగా ఓణి వంటి సంప్రదాయ దుస్తుల్లో హాజరై సందడి చేశారు. రంగవల్లికల పోటీలలో పాఠశాల విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో ఆవరణను ముస్తాబు చేశారు.భోగి మంటలు భోగి పళ్ళ శాస్త్రీయ పద్ధతిలో భోగి మంటలు వేసి, చిన్నారి విద్యార్థులకు భోగి పళ్ళ పోసి ఆశీర్వదించారు అలాగే పతంగుల పండుగ ఆకాశమంతా రంగురంగుల పతంగులతో నిండిపోయింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలు ఎగురవేశారు ఈ ముందోస్తు సంక్రాంతి వేడుకల్లో విద్యార్థిని విద్యార్థుల తో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాసవి క్లబ్స్ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

సుల్తానాబాద్ జనవరి 9 (ప్రజా జ్యోతి) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి–107ఏ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



గురువారం మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాస గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా తక్షణ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ హాజరై మాట్లాడారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో విశేష కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్‌గా పుల్లూరి బాలమోహన్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన గవర్నర్‌ను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా అల్లంకి లింగమూర్తి, జిల్లా జాయింట్ సెక్రటరీలుగా కాసం సత్యనారాయణ, ఎల్లంకి రాజన్న, జిల్లా ఇన్‌చార్జి (ఉమెన్ ఎంపవర్‌మెంట్)గా బాదం వాణి, జిల్లా ఇన్‌చార్జి (సర్వీస్)గా యాంసాని రమాదేవి, జోన్ చైర్మన్‌గా అల్లంకి హరిష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. అలాగే వాసవి క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులుగా రామిడి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా పుల్లూరి రమేష్, ఉపాధ్యక్షులుగా తౌడుపునూరి రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షురాలిగా ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శిగా నార్ల మాధవి, కోశాధికారిగా కొమురవెల్లి చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వాసవి క్లబ్స్ సేవా సంప్రదాయాన్ని మరింత విస్తరించి సమాజ హితానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు.

## జనవరి 10 నుంచి 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

### జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జనవరి 9:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనవరి 10 నుంచి 16వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెలవుల సమయంలో ఏదైనా పాఠశాలలు నడిపినట్లు లేదా ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అట్టి పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారు లకు సిఫారసు చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని పాఠశాలలు విధిగా సెలవులు పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- రామగుండం, నీరుకుల్ల గోలివాడ సమక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సమీక్షించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, జనవరి–09: జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత





జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపధ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసర మైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, స్నానాలు ఆచరించ దానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంక రణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంత రాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకో వాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట్ డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసర మైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించా లని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహిం చాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హంసిణి డిజి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు.

వేములవాడ జనవరి, 9: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలకు రంగోలి (ముగ్గుల) పోటీలను ఏర్పాటు చేశారు.పోటీల్లో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేసి, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ విశిష్టతను అందంగా ప్రతిబింబించారు. విద్యార్థుల సృజనాత్మకత ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.

మేడిపల్లి జనవరి 9 (ప్రజా జ్యోతి ) సంక్రాంతి పండుగ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో ని స్థానిక పిఎన్ఆర్ గార్డెన్ లో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో మేడిపల్లి భీమారం రెండు మండలాల ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అందమైన రంగవల్లులు వేసిన మొదటి, రెండవ, మూడవ స్థానాలలో గెలుపొందిన ఆడపడు చులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దయాకర్ తెలిపారు. న్యాయ నిర్ణేతలు గా మేడిపల్లి, భీమారం రెండు మండలాల ఎంపీడీవోలు అంజుమ, నిరజ లు వ్యవహరించనున్నారు. ముఖ్య అతిథులుగా మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

మీరు సంప్రదిచవలిసిన ఫోన్ నంబర్స్
రాజేశ్వరి 9666062358
భార్గవి. 7997498740
రమ. 9381132125
ఈ నంబర్స్ కాల్ చేసి మీ టోకెన్ బుక్ చేసుకోగలరు.

## జగిత్యాల పట్టణం చింత కుంట చెరువు లో చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 09,ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల ఉపాధి కోసం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు లో 22వేల చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్






కుమార్. మోతే మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలవగా మహిళా సహకార సంఘం సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ నాయకులు అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్, మేక పద్మావతి పవన్, ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,కార్యవర్గ సభ్యులు రాజేశం, మోతే నాయకులు జుంబర్తి శంకర్,ఆరుముల్ల శంకర్, పట్టణ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన తప్పవు.

### రాజారాంపల్లిలో, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,, ఎస్సై పి, ఉదయ్ కుమార్,

ఎండపల్లి, జనవరి 9, (ప్రజా జ్యోతి) మండలంలోనీ రాజారంపల్లి కూడలి వద్ద వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడిపేవా రిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లు వాహనాలు నడిపితే



యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన దారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారిం చాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో, ఏఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ లు,రత్నసాగర్, నరేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో...

### ప్రతిభ కనబరిచిన రాచర్ల బొప్పాపూర్ పాఠశాల విద్యార్థులు:

ఎల్లారెడ్డిపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ వారి సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల బొప్పాపూర్ ఎనిమిదవ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇన్ఫర్మేటిక్స్ మరియు కంప్యూటేషనల్ ఆలోచనలోని



విభిన్న అంశాలు మరియు నైపుణ్యాలపై దృష్టి సారించే టాస్కులను పూర్తి చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీమతి. టి. మధు మాలతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కృష్ణారెడ్డి ,సదానందం ,శ్రీనివాస్, రామ్ మనోహర్ రావు, బాలయ్య భరత్ కుమార్ ,భాస్కర్ రెడ్డి రమేష్, ఉమామహేశ్వరి విజయ అక్బర్ షఫీద్దీన్ మంజుల, రవీందర్ సిఆర్పిలు చంద్రయ్య, ఉపేందర్ ,జిల్లా కో ఆర్డినేటర్ ఎల్. మహేందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎస్. మహేష్ పాల్గొన్నారు.

## జిల్లా సదస్సులో విశ్రాంత ఉద్యోగులకు సత్కారం




**సత్తుపల్లి జనవరి09(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన పెన్షనర్ల సదస్సులో సత్తుపల్లి ప్రాంత నాయకులను సత్కరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులైన కేశవరెడ్డి, నాగేశ్వరరావు,యోగానంద్ లను జిల్లా శాఖ పక్షన శాలువా,జ్ఞాపికలతో సత్కరిస్తూ సుదీర్ఘ కాలంగా విశ్రాంత ఉద్యోగుల సంఘానికి వీరు చేస్తున్న సేవలను పేర్కొన్నారు.టిజియిజేఏసి సెక్రటరి జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టియస్.జిఆర్.ఈ.ఏ.సి.జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సుబ్బయ్య, వేణు సత్కరించిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి యూనిట్ నాయకులు ప్రకాశరావు, సుందరయ్య, డి.కృష్ణయ్య, మధుసూదన రాజు, సత్యనారాయణ రెడ్డి, గుండా కృష్ణయ్య, బూరుగు దాసు, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కార్యవర్గలో గల బ్రిలియంట్ స్కూల్లో శుక్రవారం సంక్రాత్రి పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసిన రంగురంగుల ముగ్గులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను చిన్న వయసులోనే పిల్లలకు తెలియజేయాలి. విద్యతో పాటు సంస్కారాలు కూడా అవసరం. సంక్రాంతి వంటి పండుగలు కుటుంబ విలువలు, ఐక్యతను నేర్పుతాయి. విద్యార్థులు చదువుతో పాటు సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, నరేష్, జ్యోతి, ఉమారాణి, మౌనిక, ముస్తాస్ తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ పాలకమండలి



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామపంచాయతీ నూతన పాలకమండలి శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కె. అనూష అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని రోడ్లు నీటి పలు సమస్యలను గ్రామసభ దృష్టి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సర్పంచ్ పూ సం ఎల్లయ్య మాట్లాడుతూ ఈ గ్రామ సభలో గ్రామస్తులు తెలియజేసినటువంటి పలు సమస్యలను తప్పకుండా మా పాలకమండలి పరిష్కారం అయ్యేటట్లు పని చేస్తాము, ప్రభుత్వం వారు ఇచ్చే నిధులకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తాము. గ్రామ అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల శ్రీనివాస్ రావు, వార్డు మెంబర్లు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది,ప్రాథమిక పాఠశాల జడ్పీఎస్ఎస్ హెడ్మాస్టర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్య వారి గూడెంలో సైడు కాలువల మరమ్మతులు



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గిద్దవారిగూడెం గ్రామపంచాయతీ లో సైడ్ కాలువలు సరిగా లేక రోడ్లపై నీటి పాకంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా గ్రామంలో నీటి సరఫరా అయ్యే పైపులు కొన్నిచోట్ల పగిలి ప్రజలకు నీరందక నీరు వృధాగా పోతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు శుక్రవారం డ్రైనేజ్ కాలవలు, పైప్ లైన్ లీకులు జెసిపితో మరమ్మతులు చేయటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామ అభివృద్ధికి పాటు పడతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధనలక్ష్మి ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి బి. రమేష్, బి పద్మ, ఈసం కోటయ్య, కె చిన్న,అశోక్, పాఠశాల హెడ్మాస్టర్ రమేష్,అంగన్ వాడి టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

- 40 వేల నగదు, రూ. 10 వేల విలువైన మద్యం బాటిళ్ళు స్వాధీనం
- ఎస్సై బైరు గోపి




**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి అజ్మీరా బాబురావు అనే వ్యక్తికి చెందిన బెల్ట్ షాప్ మరియూ కిరాణా షాపులో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసినట్టు కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ బానోత్ రాంబాబు, బానోత్ నగేష్, భూక్య వేణు అనే చీమలపాడుకు చెందిన నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.40,000 నగదు , సుమారు రూ.10,000 విలువైన మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు.అరెస్ట్ అయిన నిందితులను శుక్రవారం కోర్టులో హాజరు పరచి, రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై పేర్కొన్నారు.

## 252 జిఓను సవరించాలని మంత్రికి వినతిపత్రం



**ఇల్లెందు, జనవరి 9, ప్రజాజ్యోతి:** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జిఓను సవరించాలని టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీఓను సవరించాలని కోరారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పోరాటం చేస్తున్న విషయం మీకు తెలిసిందేనని, గతంలో ఉన్న 239 జీఓ ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయన్నారు. ఇలాగైతే జర్నలిస్టులకు తీరని అన్యాయం ప్రభుత్వం చేసినట్లు అవుతుందని వివరించారు. స్పందించి అధికారులకు తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజేయు (టిజెఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుర్రం రాజేష్, డబ్ల్యూజేయు (టిజెఎఫ్) నాయకులు బత్తుల రాధాకృష్ణ, తాడురి శేఖర్, ఆవుల భాస్కర్ రావు, నందు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టు కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు




**సత్తుపల్లి జనవరి09(ప్రజా జ్యోతి)** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ మిస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలియజేశారు.ఈ వేడుకలో కళాశాలలో వివిధ విభాగాలైన డిప్లమో ఇన్ ఇంజనీరింగ్,అగ్రికల్చర్ డిప్లమో,బిటెక్,ఎంటెక్, ఎంబీఏ,బి.ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీఈడీ,డిఎడ్ లకు చెందిన బాల బాలికలకు సంక్రాంతి విశిష్టత మరియు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే అంశంపై రంగోలి( ముగ్గులు) పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో 200 మంది బాలికలు 40టీములుగా ఏర్పడి కళాశాల ప్రాంగణంలో తమ కళాత్మక ప్రతిభను అందమైన రంగురంగుల ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఈ ముగ్గులు చూపరులను కనువిందు చేశాయి.తరువాత ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ మిస్టు కోఆర్డినేటర్ మరియు సభ్యులు ఈ రంగువల్లులను సందర్శించి అత్యంత కళాత్మకంగా వేసిన ముగ్గులకు విభాగాల వారీగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేసినారు.ఈ కార్యక్రమము ముగింపు సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ మిస్టు కోఆర్డినేటర్ టి పద్మజ్యోతి , కమిటీ సభ్యులు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మన సంప్రదాయాలు, సంస్కృతి విద్యార్థులలో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ ఐక్యత,ఆనందం, కృషికి నిదర్శనం అన్నారు. అందువలన విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన చదువుతోపాటు, మన సంస్కృతి, సంప్రదాయం గౌరవిస్తూ వాటి విశిష్టతను పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు , ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు,ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ మిస్టు" కోఆర్డినేటర్ టి పద్మజ్యోతి, కమిటీ సభ్యులు కే నిరోషా, కే సుజాత, సిహెచ్ పావని, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

- సత్తుపల్లి మండలంలో క్రీడా జ్యోతి ప్రవేశం



**సత్తుపల్లి జనవరి09(ప్రజా జ్యోతి)** సీఎం కప్--2026 క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు క్రీడా టార్చ్ ర్యాలీ జ్యోతి సత్తుపల్లి మండలంలోకి ఘనంగా ప్రవేశించింది. ఈ సందర్భంగా నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ సత్తుపల్లి శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు క్రీడా టార్చ్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, యువత క్రీడల్లో ముందుకు రావాలని ప్రోత్సాహక సందేశం ఇచ్చారుసీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు క్రీడల ద్వారా శారీరక దృఢత్వం క్రమశిక్షణ ఐక్యత పెంపొందుతాయని తెలిపారు ఈనెల 17వ తేదీ నుండి జరగబోవు సీఎం కప్ క్రీడలలో ఔత్సాహితులైన క్రీడాకారులు ప్రతి ఒక్కరూ గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు ఈ టార్చ్ ర్యాలీ సత్తుపల్లి ప్రాంతంలో క్రీడా ఉత్సాహాన్ని మరింత పెంచిందని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎండిఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు,సోందు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వృత్తి విద్యా ఉపాధ్యాయులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు

## రెండు తెలుగు రాష్ట్రాలలో

# శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర

- 20 నుంచి భక్తరామదాసు జన్మస్థలం నుంచి ప్రారంభం - సిద్దార్ధ యోగ విద్యాలయం, ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్రరావు



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రజా జ్యోతి:** ఆరోగ్య వంతమైన సమాజం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్స్వామి సుఫల యాత్రను రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు సిద్దార్ధ యోగ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద్రరావు పేర్కోన్నారు. స్థానిక యోగ విద్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుఫల ప్రచార పాదయాత్ర ను, చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు. ప్రజల సంక్షమం. ఆరోగ్యవంతమైన 'సమాజం కోసం, కాలుష్య రహిత సారవంతమైన భూమిని కాపాడుకోవటం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్స్వామి సుఫల యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నేటి సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యం విష రసాయనాలు వాడకం వీటి ద్వారా విషాలు చేరటం వలన ఆహారం కలుషితమై అనారోగ్యాలు పెరుగుతున్నాయిని అన్నారు. దీనికి పరిష్కారం భూమాత ను రక్షంచుకోవటం, కాలుష్య రహితంగా ఉన్న భూమిని కాపాడుకుని సారవంతమైన భూమిగా చేసుకోవాలని ఆయన చెప్పారు. దీని వలన మంచి పంటలు పండి ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని అన్నారు. భూమి బాగుండాలి... పంట బాగుండాలి. రైతు బాగుండాలి...అవి తిన్న ప్రజా సమూహాలు బాగుండాలనే లక్ష్యంతో ఏపీ, తెలంగాణ లో చిన్న జీయర్స్వామి సుఫలా యాత్ర చేపట్టారని తెలిపారు. రైతుల సంక్షమం కోసం సాగిస్తున్న ఆరోగ్య వ్యవసాయ ఉద్యమంగా ఆయన చెప్పారు. ఈ యాత్ర పరమ భక్తగ్రేసరుడు,( కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. 20 వ తేదిన విద్యాలయంలో పాతకాలపు సాంప్రాదాయపు వ్యవసాయ పరికరాలు ప్రదర్శన, ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషదాలైన దేశవాళీ 150 రకాల పప్పు దినుసులు, 12 రకాల వరి బియ్యం, 50 రకాల చేతి వృత్తుల కళారూపాల ప్రదర్శన, 250 రకాల ఔషధ మొక్కల ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరం వరకు పాదయాత్రతో వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఈ యాత్ర లో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో అర్చక సంఘం జిల్లా నాయకులు తుపురాణి మదుసూదనాచార్యులు ఉన్నారు.

## యువత క్రీడల వైపు దృష్టి వుంచాలి

- జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి







**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 9, ప్రజా జ్యోతి** కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షమం గురుకుల జూనియర్ కళాశాల గ్రౌండ్ లో జరిగిన జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా అధికారి ఎం.పరమదామరెడ్డి ఒలంపిక్స్ ను జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక లను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎంతో ప్రతిభావంతమైన క్రీడాకారులు ఉన్నారని అన్నారు. జిల్లా పోటీలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించట ద్వారా క్రీడాకారులు వెలుగులోకి వచ్చి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశాలు ఉంటాయన్నారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది అథ్లెట్లు పాల్గొనడం ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఈ విధంగా యువత క్రీడాకారులుగా మరింతగా ఎదగాలని ఆకాంక్షంచారు. అనంతరం మెడల్స్ ను సాంఘిక సంక్షమ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అన్వేష్ ,ఫిజికల్ డైరెక్టర్ కె.మల్లేష్ ప్రదానం చేశారు.ఈ పోటీలలో ప్రతిభ చూపినవారిని ఈ నేల 18 వ తేదీ ఆదిలాబాద్ లో జరుగు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కు పంపుతామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ తేలిపారు , జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షణలో అథ్లెటిక్స్ కోచ్‌లు మల్లికార్జున రావు, ఎర్రయ్య,పవన్ లు పాల్గొని ఎంపిక లాను నిర్వహించారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 9, ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామాల మధ్య కొలువు చేరిన పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రతి శుక్రవారం మాదిరిగా అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి జన్మస్థలం వద్ద పసుపు ,కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం ఆలయంలోని అమ్మవారి మూల విరాట్ కు పంచామృతములతో అభిషేకం నిర్వహించి పంచ హారతులు నివేదన నీరాజనం లాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజనీకుమారి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు





## మార్గదర్శినిలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి
- ఆకట్టుకున్న రంగవల్లులు, కైట్స్ ఫెస్టివల్





**ఇల్లెందు టౌన్, జనవరి 9, ప్రజాజ్యోతి:** ఇల్లెందులో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణలతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు పండుగల యొక్క విశిష్టతలను తెలుసుకునేలా పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పాఖాల తూముల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## రబీ సీజన్ పంట కోసం నీటి విడుదల

నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)
నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలలోని



చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,130 కోట్లతో కాలువల లైనింగ్ మే నెల నుంచి ప్రారంభించి వర్షాలు పడేలోపు 60 శాతం పనులు పూర్తి చేస్తామని మిగతా చివరి ఆయకట్టు వరకు పనులను వచ్చే సంవత్సరం రవి లోపు పూర్తి చేస్తామని అన్నారు.రైతన్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు?

మొదటిపేజీ తరువాయి..

ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు



పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ ను కలసిన, టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుల అంశంలో నెలకొన్న అనిశ్చితిపై న్యాయ



సహకారం అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్- హెచ్-2843) జిల్లా కమిటీ బృందం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్ ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. రాజగోపాల్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో న్యాయ నిపుణులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై చేసిన సూచనలు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఉన్న న్యాయపరమైన అంశాలను వివరించి,జర్నలిస్టులకు చట్టపరమైన పరిరక్షణ కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్, సుప్రీంకోర్టు తీర్పులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో సాధ్యమైన న్యాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల పక్షన నిలబడి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ,కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్




పసుపులేటి శ్రీనివాస రావు, కుంభం రవి కుమార్,కాసోజు శ్రీధర్,సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, సాపవత్ నాగరాజు,చిన్నంశెట్టి రాంబాబు,అమరబోయిన ఉపేందర్,కందరపోయిన నాగకృష్ణ,వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి,తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా,మల్లెల శిల్ప,రమేష్,గంటేల కుమార్,మందడపు మనోహర్,సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే



ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణిస్తున్నట్టు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక



కార్యక్రమాలు చేపట్టినట్టు సిర్మౌర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హైయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్టు నిశ్చింత్ సింగ్ చెప్పారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం



మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967